నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 9-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 184 పేజీలు:6 వెల: రూ.1/-

పడిన చోటే లేచి నిలుచోవాలని ఎమ్మెల్సీ కవిత పంతం

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పడిన చోటే లేచి నిలుచోవాలని ఎమ్మెల్సీ కవిత పంతం పట్టారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టారు. తనను ఓడించిన బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ను చిత్తుచిత్తు చేయాలని పూనుకున్నారు. కేంద్రంపై పోరు చేయడానికి ఎంపీగా గెలవడం అత్యవసరం అని కవిత భావిస్తున్నారు. అందుకే తాజాగా నిజామాబాద్ ఎంపీగా మళ్లీ యాక్టివ్ అయ్యారని తెలుస్తోంది. కవిత నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో వరుస సమావేశాలతో కాకరేపుతున్నారు.కేసీఆర్ కూతురుగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కవిత ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలతో ఫోకస్ అయ్యారు. ఈ క్రమంలోనే తను ఎంపీగా మళ్లీ గెలిచి పార్లమెంట్ లో బీజేపీకి గట్టి పోటీనివ్వడానికి రెడీ అవుతున్నట్టు సమాచారం.ఈ క్రమంలోనే నిజామాబాద్ పార్లమెంట్ పై కవిత ఫుల్ ఫోకస్ చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలు నిర్వహించడం కూడా ప్రధానంగా కనిపిస్తోంది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాలలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొని కేడర్ కు నేనున్నాంటూ భరోసానిచ్చారు. ఇక దీని తర్వాత ఆర్మూర్ భోదన్ మెట్ పల్లి సహా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలతో బీఆర్ఎస్ క్యాడర్ ను ఒక్కటి చేసే ప్లాన్ చేస్తున్నారు.నిజామాబాద్ లో మరింత యాక్టివ్ రోల్ పోషిస్తున్న కవిత రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి.. ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, ఏప్రిల్ 8:వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని టూరిజం మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కోరారు. హైదరాబాద్ లోని ఉప్పల్ రామంతపూర్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ఉప్పల శ్రీనివాస్ గుప్తా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా.. ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. ప్రస్తుతం వేసవికాలం కాబట్టి, రోజు రోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి, వేడిమికి గురవుతున్నారన్నారు. వేసవికాలంలో అనేక అవసరాల కోసం బయటికి వచ్చే ప్రజలు..ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమైందన్నారు. అదేవిధంగా ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు, ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో.. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ పబ్బ చంద్ర శేఖర్, రమేష్ గుప్తా, శ్రవన్ కుమార్, బోనగిరి శ్రీనివాస్, కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి, సాంబ శివరావు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం ఏమిచ్చిందని రాష్ట్రం అభివృద్ధిని అడ్డుకుంటుంది: తలసాని

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్రం ఏమిచ్చిందని రాష్ట్రం అభివృద్ధిని అడ్డుకుంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశంతో కలిసి బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. మోదీ అధికార కార్యక్రమంలో రాజకీయాలు మాత్రమే మాట్లాడారన్నారు. తెలంగాణపై ఆయనకు ప్రేమలేదని, ఇందుకు గతంలో రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. వందే భారత్ రైళ్లను మోదీ ఎన్నిసార్లు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని మోదీ అన్నారని, కేంద్రం ఏమిచ్చిందని అడ్డుకోవడానికని నిలదీశారు.అవినీతి గురించి మోదీ మాట్లాడుతున్నారని.. అదానీ అవినీతి సంగతేంటని ప్రశ్నించారు. శ్రీలంకలో అదానీకి వచ్చిన కాంట్రాక్టు ఎవరి ద్వారా వచ్చింది ? అదానీ మోసాలపై జేపీసీ వేయమంటే ఎందుకు వేయరన్నారు. తెలంగాణ అభివృద్ధి గురించి మోదీ నాతో చర్చకు వస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి సాధించకపోతే కేంద్రం ఇన్ని అవార్డులు ఎందుకు ఇస్తోందన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ అవునో కాదో ..? మోదీయే చెప్పాలన్నారు. 24 గంటల కరెంట్ రాష్ట్రంలో ఉందో లేదో మోదీ చెప్పాలన్నారు. రెండుకోట్ల ఉద్యోగాల సంగతిపై మోదీ మాట్లాడాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో లక్షా35 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.అవినీతి కుటుంబ పాలన గురించి మాట్లాడే హక్కు మోదీకి ఉందా? అని నిలదీశారు. బీజేపీలో కుటుంబ రాజకీయాలు లేవా? బీజేపీ సీఎంలు అవినీతిలో కూరుకుపోతే విచారణలు ఎందుకు ఉండవన్నారు. దేంట్లో తెలంగాణ వెనకబడిందో మోదీ చెప్పాలన్నారు. ఒక్క మెడికల్ కాలేజీ అయినా తెలంగాణకు ఇచ్చారా ..? జాతీయ రహదారులు ఎవరన్నా వస్తాయన్నారు. అందులో మోదీ గొప్ప ఏముందన్నారు. దేశానికి తెలంగాణ సమకూరుస్తున్న ఆదాయం ఎంత? కేంద్రం నుంచి ఇచ్చింది ఎంత ..? కరోనాకు వ్యాక్సిన్ కూడా తానే కనిపెట్టాను అన్నట్టుగా మోదీ మాట్లాడుతారని, ప్రోటోకాల్ ఉల్లంఘనకు తెరలేపింది మోదీయేనన్నారు.గతంలో మోదీ రాష్ట్రానికి వచ్చినప్పుడు సీఎం కేసీఆర్‌ను రావొద్దన్నారని, విభజన చట్టం హామీలపై మోదీ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి కాదు.. కనీసం సికింద్రాబాద్‌కు ఏమైనా చేశారా ? అని నిలదీశారు. మోదీ బాధ్యతా రహిత్యంగా మాట్లాడరని, ఆయన మాట్లాడిన మాటలపై చర్చకు సిద్ధమన్నారు. ఎవరి వాదనలో బలమెంతో చూసుకుందాం అంటూ సవాల్ విసిరారు. మోదీ మమ్మల్ని తిట్టాలనుకుంటే ఢిల్లీలో ఉండి తిట్టుకోవచ్చని.. దానికి హైదరాబాద్ రావాలా? అని ప్రశ్నించారు. మమ్మల్ని తిడితే ప్రజలే తిరగబడతారని, ప్రధాని వస్తే సీఎంలు స్వాగతం పలకాలని ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు.

నేటి కందం- నేటికి అందం

కం॥ కనవిని యెరుగని శోభన
చదువరుల మానవళి పుత్రులకు శుభ్రదమగు
నవరుమ్ము భద్రపరుచుచ
'ధ్వని ముద్రణ' తెసిన శుభ తరుణమ్ము దియ!!

(ఏప్రిల్ 9 మొట్టమొదటిసారి ధ్వని ముద్రణ (Sound Recording) చేయబడిన రోజు...)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలుకు ప్రధాని మోదీ పచ్చ జెండా

-మొక్కుబడిగా వచ్చివెళ్లిన మంత్రి తలసాని

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రధాని మోదీ పర్యటనకు కేసీఆర్ దుమ్మా కొట్టారు. అంతేకాదు, ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరపున కేసీఆర్ బదులు ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు, ప్రధాని పర్యటనలో భాగమయ్యేందుకు వెళ్లిన మంత్రి తలసాని కూడా 'ఎవరో ఒకరు రావాలి కాబట్టి వచ్చాం.. ఏదో ఉండాలంటే ఉన్నాం..' అన్నట్టుగా వ్యవహరించారు. 'వందే భారత్' ట్రైన్‌కు మోదీ పచ్చ జెండా ఊపిన సమయంలో ఈ విషయం స్పష్టమైంది.సికింద్రాబాద్-తిరుపతి మధ్య 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలును ప్రధాని మోదీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమయంలో.. ప్రధాని పక్కన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై, రాష్ట్ర మంత్రి తలసాని ఉన్నారు. ప్రధాని మోదీ పచ్చ జెండా ఊపాక రైలు వెళుతున్న సమయంలో హర్షం వ్యక్తం చేస్తూ కిషన్ రెడ్డి, తమిళిసై చప్పట్లు కొట్టారు. తలసాని కూడా వారితో కలిసి చప్పట్లు కొట్టేందుకు ప్రయత్నించి ఏదో నామమాత్రంగా చేతులు ఆడించారు. ఎందుకో మళ్లీ కాసేపటికే వెంటనే ముందున్న చేతులను వెనక్కి పెట్టేసుకున్నారు. అందరూ క్లాప్స్ కొడుతుంటే తలసాని మాత్రం చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తం చేసేందుకు ఆసక్తి చూపలేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 'వందే భారత్' ఎక్స్‌ప్రెస్ రైలును చూసి తన్మయత్వంతో తలసాని చప్పట్లు కొట్టారని తెలంగాణ బీజేపీ ప్రచారం చేస్తే ఎక్కడ బీఆర్ఎస్‌కు ఇబ్బందవుతుందోనన్న ఆలోచనతో తలసాని చప్పట్లు కొట్టకుండా ఆగిపోయి ఉండొచ్చని ఈ సన్నివేశాన్ని చూసిన మెజార్టీ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేంద్రం చేస్తున్న అభివృద్ధిని చూసి చప్పట్లు కొట్టేందుకు కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు చేతులు రావడం లేదని సోషల్ మీడియాలో అప్పుడే తలసాని తీరును తెలంగాణ బీజేపీ ఎండగడుతుండటం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రోటోకాల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పంచుకోవాల్సిన కార్యక్రమాల విషయంలో బీఆర్ఎస్ ఆచితూచి అడుగులేస్తోంది. అలాంటి పరిస్థితి వచ్చినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలోనే.. ప్రధాని హైదరాబాద్ పర్యటనకు కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ దూరంగా ఉన్నారు.రాజకీయంగా బీజేపీకి కలిసొచ్చే పరిస్థితి ఉందనే ఏ కార్యక్రమంలోనూ భాగం కాకూడదన్నది కేసీఆర్ ఆలోచనగా తెలుస్తోంది. అయితే.. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి హాజరుకావాల్సి ఉన్నందున ఒక మంత్రిని పురమాయించి మమ అనిపించేయాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారని సమాచారం. మంత్రి తలసాని పలు సందర్భాల్లో ఇప్పటికే సీఎం కేసీఆర్‌కు బదులుగా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగమైన సంగతి తెలిసిందే. కేవలం కేంద్రంతోనే కాదు.. రాష్ట్రంలో ఉండే గవర్నర్ తమిళిసైతో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ తీరులోనే వ్యవహరిస్తుండటం గమనార్హం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హైదరాబాద్‌కు విడిదికి వచ్చిన సమయంలో గవర్నర్ తమిళిసైతో కలిసి కేసీఆర్ రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అయితే.. అదే రోజు రాత్రి గవర్నర్ ఇచ్చిన విందుకు మాత్రం కేసీఆర్ హాజరు కాలేదు.కేంద్రంతో వైరాన్ని, గవర్నర్‌తో దూరాన్ని పాటించే విషయంలో మాత్రం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వెనక్కి తగ్గడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయంగా అడుగులు వేస్తూ.. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగమైతే తెలంగాణ సమాజంలోకి తప్పుడు సంకేతాలు వెళతాయనే ఆలోచనతో కేసీఆర్ ఈ పంథాను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉందనేది జగమెరిగిన సత్యం. ఇటు మీడియాలో, అటు సోషల్ మీడియాలో ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ వార్తల్లో నిలుస్తుంటారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ వైరం రోజురోజుకూ మరింత ముదురుతోంది. కేసీఆర్ ఆజ్ఞలను శిరసావహించే మంత్రి తలసాని కూడా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగమైనా తమ పార్టీ వైఖరికి తగ్గట్టుగానే వ్యవహరించడం గమనార్హం. తాజాగా.. హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పొలిటికల్ హీట్‌కు సాక్ష్యంగా నిలిచింది.

నాపై పోరాటానికి అన్ని శక్తులు ఏకమయ్యాయి

-ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం
-అన్ని విషయాల్లో తమ కుటుంబ స్వార్థం చూసుకుంటున్నారు
-ఇలాంటి వారితో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-వారసత్వ రాజకీయంతో అవినీతిని పెంచి పోషిస్తున్నారు
-ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం
-రాష్ట్రాభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రాలేదు.
-దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయాలా వద్దా?
-అవినీతిపరులపై పోరాటం చేయాలా?.. వద్దా?
-అవినీతిపరులపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలా.. వద్దా?
-వారసత్వ రాజకీయాల్లో భాగంగా పేదల రేషన్ కూలా లాక్కున్నారు
-80 కోట్ల మందికి నేడు ఉచితంగా రేషన్ అందిస్తున్నాం
-సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభ లో ప్రదాని మోదీ
-కేసీఆర్ సర్కార్‌పై మాట్లాడుతారని ముందే ఊహించిన బీజేపీ శ్రేణులు

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అన్ని విషయాల్లో తమ కుటుంబ స్వార్థం చూసుకుంటున్నారు ఇలాంటి వారితో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన మంత్రి నరేంద్రమోడి తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ పై నిప్పులు చెరిగారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభ లో ప్రదాని తెలుగులో ప్రసంగం ప్రారంభించి ప్రసంగించారు.వారసత్వ రాజకీయంతో అవినీతిని పెంచి పోషిస్తున్నారని కాని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రంతో కలిసి రావడం లేదు,అందుకే అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరుగుతోంది.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం మా లక్ష్యం..కానీ కొందరు అభివృద్ధిని కావాలని అడ్డుకుంటున్నారురాష్ట్రంలో కుటుంబం పాలన, అవినీతిని పెంచిపోషిస్తున్నారు నిజాయితీగా పనిచేసేవారంటే వారికి నచ్చడం లేదు తెలంగాణలో కుటుంబపాలనతో అవినీతి పెరిగిందికొందరి గుప్పెట్లోనే అధికారం మగ్గ తోందిరాష్ట్రంలో కొంతమంది ప్రగతి నిరోధకు లుగా మారారుప్రజల సొమ్ము అవినీతిపరులకు చేరకుండా చర్యలు చేపట్టాంనేరుగా రైతులు, విద్యార్థుల ఖాతాల్లోనే నిధులు వేస్తున్నామని చెప్పారు.కుటుంబవాదంతో ప్రతీ వ్యవస్థను తమ అదుపులో పెట్టుకోవాలనుకున్నారువారి నియంత్రణను ఎవరు సవాల్ చేయకూడద నుకుంటారు డిజిటల్ పేమెంట్స్ ద్వారా దళారీ వ్యవస్థ లేకుండా చేశాం రాష్ట్రాభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రాలేదు.దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయాలా వద్దా?అవినీతిపరులపై పోరాటం చేయాలా?.. వద్దా?అవినీతివరులపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలా.. వద్దా?నాపై పోరాటానికి అన్ని శక్తులు ఏకమయ్యాయి ప్రధాని మోదీకోర్టుకు వెళ్లారు.. అక్కడా వారికి షాక్ తగిలింది..వారసత్వ రాజకీయాల్లో భాగంగా పేదల రేషన్ కూలా లాక్కున్నారు80 కోట్ల మందికి నేడు ఉచితంగా రేషన్ అందిస్తున్నాం

తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

కేంద్రం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉంది: ప్రధాని మోదీఒకే రోజు 13 ఓఆర్ రైళ్లను ప్రారంభిం చాందేశాభివృద్ధిలో తెలంగాణ భాగమయ్యేలా చూశాంహైదరాబాద్-బెంగళూరు అనుసంధాన్ని మెరుగుపరు స్తున్నాంమౌలిక వసతుల కోసం రూ.10 లక్షల కోట్లు కేటాయించా మన్నారు.తెలంగాణలో నాలుగు హైవేలకు శ్రీకారం చుట్టాంకల్వకుర్తి-కొల్లాపూర్, మహబూబ్‌నగర్-చించోలి రోడ్డు విస్తరణ పనులు హైదరాబాద్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు కూడా అమల్లో ఉందిపరిశ్రమలు, వ్యవసాయ అభివృద్ధికి కేంద్రం చేయూత ఇస్తోందిదేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాము. తెలంగాణలో కూడా మెగా టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తాం.ప్రసంగంలో భాగ్యలక్ష్మి ఆలయాన్ని ప్రస్తావించిన ప్రధాని,ఇంతవరకూ ఏ ప్రసంగంలోనూ ఆలయం ప్రస్తావన తీసుకురాని మోదీసడన్‌గా మోదీ ఈ ప్రస్తావన తీసుకురావడంతో సర్వత్రా చర్చ.

తిట్టిపోవడం తప్ప ఆయన రాష్ట్రానికి ఇచ్చింది ఏమి లేదు

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రధానికి రాష్ట్రానికి వచ్చి ఏమైనా ప్రాజెక్టులు ఇస్తారనుకుంటే.. కేవలం తిట్టిపోయిందని మంత్రులు శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎల్పీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వ్యాఖ్యలపై మంత్రులు విరుచుకుపడ్డారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ పాలనను ప్రధాని మెచ్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప మోదీకి ఏమీ చేత కాదన్నారు. అదానీ కోసమే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పక్కన బెట్టారని, బీజేపీ గతంలో కుటుంబ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదా? అంటూ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోతే కేంద్రం అవార్డులు ఎందుకు ఇస్తోందని ప్రశ్నించారు.

ఏ అంశంలోనైనా తెలంగాణతో ఇతర రాష్ట్రాలు పోటీ పడతాయా? అని ప్రశ్నించారు. దేంట్లోనైనా బీజేపీ పాలిత రాష్ట్రాలు ముందున్నాయా ? అని నిలదీశారు. మోదీ సీబీఐని గతంలో కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అనలేదా..? అని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రతిపక్షాల తీరును తప్పుబట్టడం సమంజసమా..? కాళేశ్వరానికి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదన్నారు. జాతీయ రహదారులు తెలంగాణ హక్కు అన్నారు. సున్నం వేసి ఇల్లు నాదే అన్నట్టుగా మోదీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్రం ప్రాజెక్టులు చూసి నత్తలు కూడా సిగ్గు పడుతున్నాయన్నారు. ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఇంకా ఎంత సమయం తీసుకుంటారన్నారు. తెలంగాణ మీద మోదీ కక్ష మరోసారి బయటపడిందన్నారు. కేసీఆర్‌ది కుటుంబ పాలన కాదని, తెలంగాణ అంతా కేసీఆర్ కుటుంబమేనని, మోదీది ఆదానీ కుటుంబమని విమర్శించారు. మోదీ నిధులు ఇవ్వకున్నా పర్వాలేదని, మమ్మల్ని బద్నాం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బుడిగె సోమయ్య

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సీతాఫల్ మండి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బుడిగె సోమన్న ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుడిగె సోమన్న మాట్లాడుతూ.. పజ్జన్న ఎల్లప్పుడూ సామాన్య కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉంటూ, నిరంతరం ప్రజల మధ్య ఉండే ప్రజానాయకుడని అన్నారు. పజ్జన్న ఆధ్వర్యంలో డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందన్నా ఆశాభావాన్ని బుడిగె సోమన్న, ఇతర నాయకులు వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పజ్జన్న సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా అంచెలంచెలుగా స్వయంకృషితో ఎదిగాడన్నారు. పజ్జన్న ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో నిండు నూరేండ్లు వర్ధిల్లుతూ మరింత ప్రజాసేవ చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. అన్ని రకాలుగా కార్యకర్తలు ఆదుకునే నాయకుడు పజ్జన్న స్ఫూర్తితో డివిజన్ లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సోమన్న తెలిపారు.

రంగారెడ్డి రూపురేఖలు మార్చే ఐటీఐఆర్ ఎక్కడ..? మోదీని నిలదీసిన సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, ఏప్రిల్ 8: రంగారెడ్డి రూపురేఖలు మార్చే ఐటీఐఆర్ ప్రాజెక్టును ఎందుకు పక్కన పెట్టారని ప్రధాని మోదీని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. ప్రధాని మోదీ విభజన హామీలు నెరవేర్చకుండా.. రాజకీయ ప్రసంగాలు చేసి వెళ్లిపోయారని మంత్రి ధ్వజమెత్తారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా పార్టీ ఇంచార్జి ఎమ్మెల్సీ రమణతోకలిసి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. దేశ ప్రధాని వస్తే రాష్ట్రానికి ఏమైనా మేలు జరుగుతుందని ప్రజలంతా ఆశిస్తారని తీరా చూస్తే అలాంటిదేమీ ఉండదని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే, కేంద్రం మాత్రం రాష్ట్రంపై వివక్ష చూపుతుందని మండిపడ్డారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, రైతు బంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ ఇలా అన్ని వర్గాల వారికి తెలంగాణలో న్యాయం చేకూరుతుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

నేడు కేసీఆర్ కుటుంబం గురించి మాట్లాడే ముందు.. తెలంగాణ ఉద్యమంలో వారు ఎలాంటి పాత్ర పోషించారో తెలుసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకపాత్ర పోషించారని, రాష్ట్ర ఏర్పాటు కోసం నిర్విరామంగా పోరాడారని పేర్కొన్నారు. వారి పోరాటం ప్రజలందరికీ తెలుసని సబిత పేర్కొన్నారు.

తెలంగాణ అభివృద్ధిని మోదీ కాక్షింస్తే ఫార్మా సిటీకి, మెట్రో ఫేజ్ 2కు సహకరించాలని సబిత సూచించారు. మెడికల్ కాలేజీలు, నోవదయ పాఠశాలలను తెలంగాణకు ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని, పార్లమెంట్‌కు కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని మోదీని సబిత డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం పసిపిల్లల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. పేపర్ లీకేజీ ఘటనలో పట్టుబడ్డ బీజేపీ నాయకులు బుకాయింపు మాటలు మాట్లాడుతున్నారని, ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందన్నారు సబితా ఇంద్రారెడ్డి.

వీధి కుక్కల బెడద దేశవ్యాప్తం..!

విశ్వాసానికి ప్రతీకలు శునకాలు. పౌరసమాజంతో కుక్కలు కూడా సాదు జీవులుగా, కుటుంబంలో సభ్యులుగా కూడా పరిగణించబడుతున్నాయి. పెట్ డాగ్‌కు అనారోగ్యం కలిగితే యజమానులు బెంబేలెత్తుతుంటారు. కుక్కలను పెంచుకోవడంతో కుటుంబ యజమానులకు కొంత మానసిక ఒత్తిడి తగ్గుతుందని తేలింది. తమ పెట్ డాగ్ మరణిస్తే అంత్యక్రియలు చేసిన సందర్భాలను అబ్బురపడి చూసాం. సాదు కుక్కలు తమ యజమానులతో ప్రేమలను పంచుకుంటూ ఇంటి సంరక్షణ బాధ్యతలను నిర్వహిస్తుంటాయి. కొత్త వారు ఇంటికి వస్తే తమ అరుపులతో యజమానులకు హెచ్చరికలు కూడా చేస్తుంటాయి. అధిక జనాభా కలిగిన భారత సమాజంలో వీధి కుక్కలు కూడా వాడ వాడలా గుంపులు గుంపులుగా సంచరిస్తూ పౌరసమాజంతో కలిసి సహజీవనం చేస్తూ ఉంటాయి. హిందూ మతంలో పలు జంతువులకు ప్రత్యేక పూజలు/గుర్తింపులు ఇవ్వడం జరుగుతోంది. 2012 నుంచి 2020 మధ్య వీధి కుక్కల జనాభా రెట్టింపు కావడంతో పాటు దినదినం పెరుగుతూనే ఉన్నది. సాలీనా ఇండియాలో 20,000 మంది కుక్కకాటు కారణ రాబిస్ వ్యాధితో మరణిస్తున్నట్లు డబ్ల్యూగాహెచ్ఓ అంచనా వేసింది.

దేశవ్యాప్త సమస్యగా కుక్క కాటు:

2023లో జరిగిన వివిధ కుక్కకాటు ఘటనల్లో ఇద్దరు ఢిల్లీలో, ఒక్కొక్కరు సూరత్, హైదరాబాదుల్లో పిల్లలు మరణించడం చూసాం. ఈ దుర్ఘటనలతో కలత చెందిన పౌర సమాజం వీధి కుక్కలకు ఆహారం ఇవ్వడాన్ని కూడా వ్యతిరేకించడం, కుక్క కాటును కట్టడి చేయడానికి తమ తమ ప్రాంతాల్లో బౌన్సర్లను నియమించడంతో లాంటి వార్తలు విన్నాం. బొంబాయి, అలహాబాదు, ఉత్తరాఖండ్, కర్నాటక, ఢిల్లీ హైకోర్టులతో పాటు సుప్రీంకోర్టు కోర్టు కూడా ఈ విషయంలో స్పందిస్తూ, జీవకారుణ్యం ప్రధానమని, వీధి కుక్కలకు ఆహారాన్ని ఇవ్వకపోవడం అమానవీయమే కాదు నేరమని, వాటికి ఆహారం దొరికితే కాటు వేయడం తగ్గుతుందని పేర్కొనడం జరిగింది. హైదరాబాదులో వీధి కుక్కలు ఒక బాలుడిని చుట్టుముట్టి ప్రాణాలను తీసిన దుర్ఘటన వీడియోను చూసిన పౌరులు కలతచెందడం ఇంకా మరిచిపోనే లేదు.

జాతీయ పశు గణన, కుక్క కాటు గణన వివరాలు:

2019 జాతీయ పశు గణన (నేషనల్ లైవ్‌స్టోక్ సెన్సస్-2019) వివరాల ప్రకారం భారత దేశంలో 1,53,09,355 వీధి కుక్కలు (స్ట్రే డాగ్స్) ఉన్నాయని, 2019 - 2022 మధ్య దేశవ్యాప్తంగా దాదాపు 1.5 కోట్ల కుక్క కాటు కేసులు నమోదైనాయని తెలుస్తున్నది. కుక్కల గణన వివరాల ప్రకారం యూపీలో 20 లక్షలు, ఒడిషాలో 17 లక్షలు, మహారాష్ట్రంలో 12.7 లక్షల కుక్కలు ఉన్నట్లు 2019 వివరాలు తెలుపుతున్నాయి. దేశవ్యాప్తంగా 1,55,29,013 కుక్కకాటు కేసులు నమోదు కాగా అందులో యూపీలో అత్యధికంగా 27.5 లక్షలు, తమిళనాడులో 21.4 లక్షలు, మహారాష్ట్రలో 16.9 లక్షల కుక్క కాటు కేసులు గమనించారు. 2016 - 20 మధ్య కాలంలో పశ్చిమ బెంగాల్‌లో 194 మంది, కర్నాటకలో 86, ఆంధ్రప్రదేశ్‌లో 41 మంది కుక్క కాటుకు మరణించారని నేషనల్ హెల్త్ ప్రొఫైల్ వివరాలు విశ్లేషిస్తున్నాయి. ఐరాస ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా 2020లో 268 మరణాలు కుక్కకాటు మూలంగా జరిగినట్లు పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్ఓ అంచనాల ప్రకారం కుక్కకాటు కారణంగానే 99 శాతం రేబిస్ కేసులు నమోదు అవుతున్నట్లు తేలింది. కుక్కలకు రేబిస్ టీకాలు ఇవ్వడం ద్వారా కుక్కకాటు మరణాలను తగ్గించవచ్చని పేర్కొనబడింది. మే 2022 నేచర్ పత్రిక కథనం ప్రకారం 70 శాతం కుక్కలకు టీకాలు వేయడం ద్వారా 92 శాతం మానవుల్లో రేబిస్ వ్యాధిని అరికట్టవచ్చని అంచనా వేసింది.

ఈ సమస్య కట్టడి బాధ్యత ఎవరిది?!

కుక్కలను చంపడం నేరం. వీధి కుక్కలతో సహజీవనం ప్రాణాంతకం. జంతు కారుణ్యమే మన మంత్రం కావాలని చట్టాలు సూచిస్తున్నాయి. వీధి కుక్కలను పోషిస్తే వాటి సంఖ్య/ కాటు కేసులు పెరుగుతాయి. వీధి కుక్కలు, కోతులను చంపించడం అమానవీయమే. వాటిని పోషిస్తే వాటి జనాభా పెరుగుతుంది. రాబిస్ సోకిన కుక్కలకు టీకాలు తప్పనిసరి. మనం పెంచుకునే కుక్క మరొకరిని కరిస్తే వారి వైద్య ఖర్చులు మనమే భరించాల్సా వస్తుందని తెలుస్తున్నది. వీధి కుక్కలు, కోతుల స్వైరవిహారంతో భారతమంతా భయం గుప్పిట్లో గజగజ వణుకుతున్నది. వీధి కుక్కలను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు, పౌరసమాజం, జంతు ప్రేమికులు కలిసి సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది. వీధి కుక్కలను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. జంతు ప్రేమికులు వీధి కుక్కలకు ఆశ్రయం ఏర్పాటు చేయడం, వాటి సంరక్షణ, ఆరోగ్య బాధ్యతలను భుజాన వేసుకోవడం చూస్తున్నాం. వ్యక్తులు తమ తమ సాదు కుక్కల పరిరక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

వీధి కుక్కల బెడద తగ్గించే మార్గాలు:

వీధి కుక్కలకు టీకాలు వేయించడం, సంతనోత్పత్తి కాకుండా (కుక్కల కుటుంబ నియంత్రణ కోసం) స్టెరిలైజ్ చేయడం, కుక్కకాటు మరణాల నియంత్రణ చర్యలు తీసుకోవడం, పెంపుడు జంతువుల నమోదుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురావడం, వెటర్నరీ సిబ్బందిని క్రియాశీలం చేయడం, విద్యార్థులకు జంతు సంరక్షణ అవగాహన కల్పించడం, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్‌ల సహకారంతో వీధి కుక్కలను నిలువరించడం, కుక్క కాటు బెడదకు హెల్ప్ లైన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయడం, పెంపుడు జంతువులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం, కుక్కలను దత్తత తీసుకోవడం, వీధి కుక్కలకు తాగు నీటి సౌకర్యాలు కల్పించడం లాంటి బాధ్యతలు పౌర సమాజ సహాయంతో ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఉద్యమంగా చేపట్టాలని జంతు ప్రేమికులు భావిస్తున్నారు. వీధి కుక్కలు విసర్జించే మలమూత్రాల సమస్య కూడా ఒక సవాళుగా నిలుస్తున్నది. వీధి కుక్కల పోషణ బాధ్యతలను పౌరులు తీసుకోవడం కూడా సముచితంగా ఉంటుంది. భారత జంతు సంక్షేమ బోర్డు వివరాల ప్రకారం జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం, 1960 కింద జంతు సంరక్షణ చర్యలను చేపడుతున్నది. కుక్కలను ప్రేమగా పెంచితే అవి యజమాని సంరక్షణకు ప్రాణాలను సహితం ఇవ్వడానికి సిద్ధపడతాయి. విశ్వాసానికి మారు పేరుగా ఉంటున్న కుక్కల సంరక్షణకు నడుం బిగించి, వీధి కుక్కలను కూడా పెంపుడు జంతువులుగా మార్చుకొని సంతోషంగా సహజీవనం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జైళ్లలో ఉన్న అండర్ ట్రయల్ సమస్యలను పరిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనేక చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో మరియు కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో జైళ్లలో ఉన్న అండర్ ట్రయల్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంటోంది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ)లో సెక్షన్ 436ఏ చొప్పించడం, సీఆర్పీసీలో చీచీఎం 'ప్లీ బేరానికి' అనే కొత్త అధ్యాయాన్ని చొప్పించడం మొదలైనవి ఉన్నాయి. వివిధ స్థాయిలలో న్యాయ సేవల అథారిటీ ద్వారా పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించబడుతోంది. బడ్జెట్ యొక్క ప్రయోజనాలు సమాజంలోని అన్ని ఉద్దేశించిన వర్గాలలో విస్తరించబడతాయని నిర్ధారించడానికి, బడ్జెట్ యొక్క ప్రాధాన్యతలలో ఒకటి, అవి మార్గదర్శక 'సప్తఋషులు' చివరి మైలుకు చేరుకోవడం, ఇందులో 'పేద ఖైదీలకు మద్దతు' అనేది ఒక అంశం. జైళ్లలో ఉన్న మరియు పెనాల్టీ లేదా బెయిల్ మొత్తాన్ని భరించలేని పేద వ్యక్తులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఇది భావిస్తుంది.

ఇది పేద ఖైదీలు, వీరిలో ఎక్కువ మంది సామాజికంగా వెనుకబడిన లేదా అట్టడుగు వర్గాలకు చెందిన తక్కువ విద్య మరియు ఆదాయ స్థాయి కలిగిన వారు జైలు నుండి బయటకు రావడానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకం యొక్క విస్తృత రూపురేఖలు సంబంధిత వాటాదారులతో సంప్రదించి ఖరారు చేయబడ్డాయి. దీని కింద భారత ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. వారివారి ఆర్థిక పరిమితుల కారణంగా జరిమానా చెల్లించక బెయిల్ పొందలేక లేదా జైళ్ల నుండి విడుదల కాని పేద ఖైదీలకు ఉపశమనం కలిగించడానికి భారత ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి, పేద ఖైదీలకు ప్రయోజనాలు చేరేలా సాంకేతికతతో నడిచే పరిష్కారాలు ఉంచబడతాయి; ఇందులో ఈ-ప్రైజన్స్ ప్లాట్‌ఫారమ్‌ను బలోపేతం చేయడం; జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని బలోపేతం చేయడం, అవసరమైన పేద ఖైదీలకు నాణ్యమైన న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చూసేందుకు వాటాదారుల అవగాహన మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. జైళ్లు క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లో ముఖ్యమైన భాగం మరియు చట్టబద్ధమైన పాలనను సమర్థించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ సలహాల ద్వారా ముఖ్యమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకుంటుంది. జైళ్లలో భద్రతా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు ఆధునీకరించడం కోసం ఎంహెచ్ఏ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.

భవనం పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

హైదరాబాద్, ఏప్రిల్ 8: వివాహం కోసం నిశ్చితార్థమైన యువతి మనస్తాపానికి గురై మూడంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పటాన్ చెరు పట్టణంలో శనివారం ఉదయం సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని నాయి కోటి బస్తీలో నివసించే యువతికి ఇటీవలే మేనభావతో వివాహ నిశ్చితార్థం జరిగింది. కాగా కట్న కానుకల విషయంలో పెళ్లి కుమారుని కుటుంబ సభ్యులు యువతి తల్లిదండ్రులను వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి తాను నివసిస్తున్న నాయికోటి బస్తీలోని మూడంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.

ఉద్యోగ సంఘాల డిమాండ్లను పరిష్కరించాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మలిదశ ఉద్యమంలో భాగంగా మొదటిగా శనివారం కర్నూలు, పాత బస్టాండ్ దగ్గర కొండారెడ్డి బురుజు వద్ద వివిధ సంఘాల నాయకులతో ఉద్యోగులందరూ నల్ల కండువా కప్పుకుని వివిధ నినాదాలతో ఉన్న ప్లకార్డుల ప్రదర్శన చేశారు. డిమాండ్ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ అమరావతి కర్నూలు జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వై.కృష్ణ, రాష్ట్ర కమిటీ కోశాధికారి మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఇచ్చిన కార్యాచరణ అంతా తూచా తప్పకుండా ఉద్యోగస్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మలి విడత కార్యాచరణ లోపల ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు సిద్ధమయ్యారు.

డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నాగేశ్వర రావు మాట్లాడుతూ.. తొలి విడత ఉద్యమాన్ని సక్సెస్ చేసుకున్నామని తదుపరి కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయుట ద్వారా మన డిమాండ్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల తరఫున శంకరప్ప, పంచాయతీరాజ్ ఇంజనీర్స్ తరఫున రవీంద్ర రెడ్డి, వీఆర్వో అసోసియేషన్ నాయకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సంఘం కోపరేటివ్ డిపార్ట్మెంట్ తరఫున రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రమణయ్య, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక డిపార్ట్మెంట్ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొని ప్లకార్డు ప్రదర్శన చేశారు. తదనంతరం జరిగిన మీడియా సమావేశంలో నాయకులు ప్రసంగించారు.

కర్నూల్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్'

అమరావతి, ఏప్రిల్ 8:మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను శుక్రవారం కర్నూల్ లో ఆవిష్కరించారు. పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బీవై.రామయ్య ఆధ్వర్యంలో కర్నూల్ సంధ్యాల చెక్ పోస్ట్ వెళ్లే దారిలో ఉన్న శకుంతల కళ్యాణ మండపంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ? మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు 7 ప్రజల్లోకి ఎలా వెళ్ళాలనే విషయాలను, అలాగే వారివారి సచివాలయ పరిధిలో ఉన్న కుటుంబ సభ్యులతో ఎలా మాట్లాడాలి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అన్న వాటిని పరిశీలిస్తూ, వారితో కాసేపు ముచ్చటించి అనంతరం వారి సమక్షంలోనే వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను అతికించాలని సూచించారు?

విలేకరుల సమావేశం అనంతరం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ బి వై. రామయ్య పాల్గొన్నారు. మేయర్ స్వయంగా కొన్ని ఇళ్లను సందర్శించి వారితో కాసేపు మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈసారి కూడా మన జగనన్నకు మీ సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. అనంతరం వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను అతికించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, డీ.ఏ.ఏ.బీ చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, తెలుగు అకాడమీ డైరెక్టర్ వై.సుధ, పలువురు కార్పొరేటర్లు, జీసీఎస్ ఇంచార్జ్‌లు, నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ కన్వీనర్లు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానము

TELANGANA PUBLIC LIBRARIES DEVELOPMENT ASSOCIATION
తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
(Regd. No. 155/2022)
మరియు
తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
సంయుక్త ఆధ్వర్యములో
కవి సమ్మేళనం
తేది 12-04-2023 న సా॥ 4-00 గం॥లకు రవీంద్ర భారతి (మినీ హాలు) హైదరాబాద్‌లో
కొక్కుల దేవేందర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది.

ముఖ్య అతిథులు
డా॥ ఆయాచితం శ్రీధర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్
శ్రీ జాలూరి గౌరి శంకర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి
డా॥ మామిడి హరికృష్ణ గారు, సంచాలకులు, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ
డా॥ పత్రిపాక మోహన్ గారు, రీజినల్ మేనేజర్, సౌత్ ఇండియా నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం
శ్రీమతి అయిసంపూడి శ్రీలక్ష్మి గారు, ఉప సంచాలకులు, తెలుగు విశ్వవిద్యాలయం
డా॥ బందారు సుజాత శేఖర్ గారు, బతుకమ్మ పాటల పరిశోధకురాలు

ఆత్మీయ అతిథులు
సేవా రత్న డా॥ ఎస్.యం. హుస్సేనీ (ముజీబ్) గారు, అధ్యక్షులు, TNGOS Union Hyderabad Dist.
శ్రీమతి కే. ప్రసన్న రాంమూర్తి గారు, చైర్‌పర్సన్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ

కవి సమ్మేళనం నిర్వహణ
శ్రీ చిక్కా రామదాసు గారు, అధ్యక్షులు - తెలుగు సాహిత్య కళా పీఠం

కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు
శ్రీ కందుకూరి శ్రీరాములు గారు
శ్రీ కందాళై రాఘవాచార్య గారు
శ్రీమతి దేవనపల్లి వీణావాణి గారు
శ్రీ కోట్ల వేంకటేశ్వర్ రెడ్డి గారు
శ్రీ వేణు నక్షత్రం గారు
శ్రీ దాసరి మోహన్ గారు
శ్రీ వేణుశ్రీ గారు
శ్రీ గజవెల్లి దశరథ రామయ్య గారు
శ్రీమతి బండారు పుష్పలత గారు
శ్రీ రూప్ కుమార్ దబ్బికార్ గారు
డా॥ బోనాల ప్రకాష్ గారు
శ్రీ చిక్కా శంకర్ గారు
శ్రీ యెనుగంటి నవనీత రావు గారు
శ్రీమతి వడ్డేపల్లి విజయలక్ష్మి గారు
శ్రీ చిక్కా సర్దింపమ్మలు గారు
డా॥ మండల స్వామి గారు
శ్రీ తంగెళ్లపల్లి కనకాచారి గారు
శ్రీ వైద్యం భాస్కర్ గారు
శ్రీ కె.ఎల్. కామేశ్వర్ రావు గారు
శ్రీ పిడుదాల వెంకట దాసు గారు
శ్రీ సాధనాల వెంకటస్వామి నాయుడు గారు
శ్రీమతి యం. అరుణ కుమారి గారు
శ్రీ నక్క హరికృష్ణ గారు
శ్రీ టి. ఆశీర్వాదం గారు
శ్రీ వంగరి విష్ణు గారు

కందుకూరి శ్రీరాములు, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
డా॥ బెల్లంకొండ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
దాసేపల్లి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
కొక్కుల దేవేందర్, వ్యవస్థాపకులు, అధ్యక్షులు, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
సెల్ : 9396360081

కోవిడ్-19 నిర్వహణకు ప్రజారోగ్య సంసిద్ధత, కోవిడ్-19 వ్యాక్సినేషన్ పురోగతిపై రాష్ట్రాలతో సమీక్షించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:"కోవిడ్-19 నివారణ , నిర్వహణ కోసం మునుపటి వేవ్ ల సమయంలో మాదిరిగానే కేంద్రం , రాష్ట్రాలు సహకార స్ఫూర్తితో పనిచేయడం కొనసాగించాలి" అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు/ అడిషనల్ చీఫ్ సెక్రటరీలతో ఆయన ప్రస్తుత కోవిడ్ పరిస్థితిని వర్చువల్ గా సమీక్షించారు. కొవిడ్-19 కట్టడి, నిర్వహణకు ప్రజారోగ్య సన్నద్ధత, కొన్ని రాష్ట్రాల్లో ఇటీవల కేసులు పెరుగుతున్న దృష్ట్యా జాతీయ కొవిడ్-19 వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ పురోగతిని సమీక్షించేందుకు ఈ వర్చువల్ సమీక్షా సమావేశం జరిగింది. కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ కూడా పాల్గొన్నారు.

రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్-19 నిర్వహణకు అన్ని రకాల సన్నద్ధతతో ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. 2023 ఏప్రిల్ 10, 11 తేదీల్లో అన్ని ఆసుపత్రుల లో మౌలిక సదుపాయాల మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, 2023 ఏప్రిల్ 8, 9 తేదీల్లో జిల్లా యంత్రాంగాలు, ఆరోగ్య అధికారులతో ఆరోగ్య సన్నద్ధతను సమీక్షించాలని ఆయన రాష్ట్ర ఆరోగ్య మంత్రులను కోరారు. ఐఎల్ఐ/ఎస్ఏఆర్ఐ కేసుల ధోరణులను పర్యవేక్షించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న హాట్ స్పాట్ లను గుర్తించాలని, కోవిడ్-19, ఇన్ ఫ్లూయెంజా పరీక్షల కోసం తగిన నమూనాలను పంపాలని ఆయన రాష్ట్రాలను కోరారు. పాజిటివ్ నమూనాల మొత్తం జీనోమ్ సీక్వెన్సింగ్ ను పెంచాలన్నారు.

23 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి మిలియన్ కు సగటు పరీక్షలు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నాయని గుర్తించారు. కొత్త కోవిడ్ వేరియంట్లతో సంబంధం లేకుండా, 'టెస్ట్-ట్రాక్-ట్రీట్-వ్యాక్సిన్ , కోవిడ్ సముచిత ప్రవర్తనకు కట్టుబడి ఉండటం' అనే ఐదు అంచెల వ్యూహం కోవిడ్ నిర్వహణకు పరీక్షించిన వ్యూహంగా కొనసాగుతోందని డాక్టర్ మాండవీయ అన్నారు. తద్వారా తగిన ప్రజారోగ్య చర్యలు చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు. 2023 ఏప్రిల్ 7తో ముగిసే వారానికి ప్రతి మిలియన్ కు 100 టెస్టుల రేటును వేగంగా పెంచాలని రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలను కోరారు. టెస్టుల్లో ఆర్టీపీసీఆర్ వాటాను పెంచాలని సూచించారు. భారతదేశం కోవిడ్ -19 కేసులలో స్థిరమైన పెరుగుదలను చూస్తోందని, 2023 మార్చి 17 తో ముగిసిన వారంలో సగటు రోజువారీ కేసులు 4,188 కు పెరిగాయని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు వివరించారు. 07 ఏప్రిల్, 2023 తో ముగిసిన వారంలో వీక్లీ పాజిటివిటీ 3.02% వరకు ఉంది.

అయితే, అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 88,503 రోజువారీ సగటు కేసులు నమోదయ్యాయి, గత వారం రోజుల్లో ప్రపంచ కేసులలో టాప్ 5 దేశాలు 62.6% వాటాను కలిగి ఉన్నాయి.

ప్రస్తుతం డబ్ల్యూహెచ్ఓ ఒక వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్ (వి ఒ ఐ), ఎక్స్ బి బి 1.5, మరో ఆరు (బీక్యూ.1, బీఏ.2.75, సీహెచ్.1.1, ఎక్స్బీబీ, ఎక్స్బీఎఫ్, ఎక్స్బీబీ.1.16) వేరియంట్లను నిశితంగా పరిశీలిస్తోందని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు తెలియజేశారు. ఒమిక్రాన్ దాని ఉప రకాలు ప్రధాన వేరియంట్ గా కొనసాగుతున్నప్పటికీ, పరిశీలించిన వేరియంట్లలో చాలా వరకు గణనీయమైన వ్యాప్తి, వ్యాధి తీవ్రత లేదా రోగ నిరోధకతను తప్పించుకునే లక్షణాలు చాలా తక్కువ గా లేదా అసలు లేనివిగా ఉండడం గమనార్హం. ఎక్స్ బి బి.1.16 ప్రాబల్యం ఫిబ్రవరిలో 21.6% నుండి 2023 మార్చిలో 35.8% కి పెరిగింది. అయినప్పటికీ, ఆసుపత్రిలో చేరికలు, లేదా మరణాల పెరుగుదలకు కారణమైనట్టుగా ఎటువంటి ఆధారాలు లేవు.

ప్రాథమిక వ్యాక్సినేషన్ లో భారత్ 90 శాతానికి పైగా కవరేజీని సాధించినప్పటికీ, ప్రికాషన్ డోస్ కవరేజీ చాలా తక్కువగా ఉందని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రజలందరికీ, ముఖ్యంగా వృద్ధులు, దుర్బల జనాభా సమూహానికి వ్యాక్సినేషన్ పెంచాలని కేంద్ర ఆరోగ్య మంత్రి రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు.

భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాలు అధిక సంఖ్యలో కోవిడ్ కేసులను నివేదించాయని, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో 10 లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలు 10% కంటే ఎక్కువ పాజిటివిటీని నివేదించాయని, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు , హర్యానా రాష్ట్రాల్లో 5% కంటే ఎక్కువ పాజిటివిటీని నివేదించిన 5 జిల్లాలు ఉన్నాయని గుర్తించారు. కోవిడ్ సముచిత ప్రవర్తనకు కట్టుబడి ఉండటం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను పెంచవలసిన ప్రాముఖ్యతను డాక్టర్ మాండవీయ నొక్కి చెప్పారు. అన్ని లాజిస్టిక్స్,ఇన్ఫ్రా స్ట్రక్చర్ల సన్నద్ధతను స్వయంగా పర్యవేక్షించాలని, తగినన్ని ఆసుపత్రుల్లో పడకల లభ్యత, అవసరమైన మందుల నిల్వలు ఉండేలా చూడాలని ఆయన అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులను కోరారు. కోవిడ్ ఇండియా పోర్టల్ లో రాష్ట్రాలు తమ కోవిడ్ డేటాను క్రమం తప్పకుండా అప్డేట్ చేయాలని స్పష్టం చేశారు.ప్రపంచ , దేశీయ కొవిడ్-19 పరిస్థితులపై రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు వివరించారు. కొత్త సార్స్-కోవ్-2 వేరియంట్ల వ్యాప్తిని గుర్తించడానికి , నియంత్రించడానికి అనుమానిత, ధృవీకరించబడిన కేసులను ముందస్తుగా గుర్తించడం, ఐసోలేషన్, పరీక్షలు సకాలంలో నిర్వహించడం ద్వారా సీజనల్ ఇన్ ఫ్లూయేంజ , కోవిడ్ -19 కేసుల పెరుగుదలను నియంత్రించడానికి పునరుద్ధరించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ,ఐసిఎంఆర్ 2023 మార్చి 25 న అన్ని రాష్ట్రాలకు జారీ చేసిన సంయుక్త సలహా గురించి ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిని సమర్థవంతంగా అమలు చేసేలా చూడాలని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్య మంత్రి కోరారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, టెస్టు లను పెంచడం సహా కొవిడ్ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు.సకాలంలో కోవిడ్-19 సంసిద్ధత, నిర్వహణ ఆవశ్యకత ను డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ నొక్కి చెప్పారు. ప్రాధాన్య క్రమంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను పునరుద్ధరిం చడానికి ఇ సి ఆర్ పి ఎఎ లో ర

ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:వేగంగా పెరుగుతున్న జీవసాంకేతిక విజ్ఞాన స్టార్టప్‌లతో ప్రపంచంలోనే అతిపెద్ద జీవ ఆర్థిక వ్యవస్థ (బయో ఎకానమీ)గా భారతదేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉద్భవిస్తోందని, కేంద్ర పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జి), శాస్త్ర ఉ సాంకేతిక శాఖ మంత్రి, ఎర్త్ సైన్సెస్ మంత్రి, అణు ఇంధనం, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

శుక్రవారం నాడు ఇక్కడ ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ (ఎబిఎల్ఇ) 20వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభోపన్యాసం చేస్తూ, మిషన్ కోవిడ్ సురక్ష కింద రెండేళ్ళ కాలంలో భారత్ నాలుగు దేశీయ వాక్సీన్లను అభివృద్ధి చేయడమే కాక, కొవాక్సిన్ ఉత్పత్తిని పెంచి, మన దేశం మహమ్మారులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేందుకు భవిష్యత్ వాక్సిన్ల అభివృద్ధి సాఫీగా సాగేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్టు డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ప్రపంచ ఆవిష్కరణ సూచీ 2022లో భారత్ 81వ స్థానం నుంచి 40వ స్థానానికి వెళ్లిందని మంత్రి తెలిపారు. మనం సమీప భవిష్యత్‌లో అగ్ర 25ను చేరేందుకు, భారత్ ఏ100 నాటికి అగ్ర ఐదుకు చేరుకునేందుకు ఆకాంక్షించాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశపు నిత్యనూత నినాదాలు అయిన జైజవాన్, జైకిసాన్, జై విజ్ఞాన్‌లకు జై అనుసంధాన్‌ను కూడా జోడించడం ద్వారా ఆవిష్కరణలకు భారీ ఊపును ఇచ్చారని పేర్కొన్నారు.

భారత్‌కు మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ఉండటమే కాక అత్యంత వేగంగా పెరుగుతున్న యూనీకార్న్‌లకు కేంద్రంగా ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. నూతన భావనలకు, సాంకేతికలకు మూలమైనందుకు స్టార్టప్‌లు ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు. భారత్ స్టార్టప్‌లు, పరిశోధన ఉ అభివృద్ధి ఫలితాలు ప్రపంచ ప్రమాణాలను నిశ్చితం చేయడమే కాక ప్రపంచానికి సమానంగా ఉందని అన్నారు. నేడు భారత్‌లో స్టార్టప్‌లు లేదా ఇతరత్రంగా మహిళలు సహా యువ ప్రతిభ ఆవిష్కరణ నేతృత్వంలోని ఆర్థిక వ్యవస్థ కోసం విజయ గాథను లిఖిస్తున్నాయి.

ఇంతకు ముందు రాజకీయ వ్యవస్థలో, వారి విధాన చొరవలలో ఆవిష్కరణలకు తోడ్పడే వాతావరణం లేదని, కానీ ప్రస్తుతం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని రాకీయ వ్యవస్థ ఇటువంటి వాతావరణాన్ని అందిస్తున్నందన భారత్ ముందుకు ఉ రకలు వేస్తోందని మంత్రి అన్నారు.

భారతీయ పరిశ్రమ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, సాంకేతిక ఉద్యమాన్ని విప్లవాత్మకం చేసి, ముందుకు తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. దేశంలోని యువ ఆవిష్కర్తలను ఆకర్షించేందుకు సమగ్ర పరిశోధన, స్టార్టప్‌లు, విద్యావేత్తలు, పరిశ్రమ ఇప్పుడు కేవలం ఒక ఎంపిక కాదని, ఒక అత్యవసరమని ఆయన అన్నారు.

సాంకేతికతలను అభివృద్ధి చేయడం, ఉత్పత్తులు, ప్రపంచ సమాజానికి సహాయపడే పరిష్కారాలను అందించేందుకు ఎబిఎల్ఇ తన 20వ వ్యవస్థాపక సంవత్సరంలో గణనీయమైన నహకారాన్ని ఇవ్వగలదని మంత్రి అన్నారు.

తన 20వ వార్షికోత్సవం సందర్భంగా ఎనేబ్లర్స్ ఆఫ్ ఇండియన్ బయోటెక్ అన్న ప్రచురణను తీసుకువచ్చినందుకు ఎబిఎల్ఇను ఆయన ప్రశంసించారు.

భారత్ ఏ100 – భారతదేశ శతాబ్ది ఉత్సవం నాటికి 1 ట్రిలియన్ డాలర్ల బయో ఎకానమిని, 2030 నాటికి 300 బిలియన్ డాలర్ల బయో ఎకానమిని సాధించాలన్న భారత్ లక్ష్యానికి తోడ్పడవలసిందిగా పరిశ్రమలకు డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపిచ్చారు.

సింగరేణిని కాపాడుకుంటాం.. మోడీకి గుణపాఠం చెప్తాం : రేగా కాంతారావు

ఖమ్మం,ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఏరియా నందు కేంద్రం సింగరేణి సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుట్ర పన్నుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఃఖీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణలో బొగ్గు బంగారమైన సింగరేణి సంస్థలపై బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతున్నదన్నారు. సింగరేణి పూర్తిగా ప్రవేటికరించి చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. మరోసారి బొగ్గు బ్లాక్ ల వేలాన్ని వేయడానికి చూస్తుందన్నారు. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని వేయాలని మరోసారి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో మహా మహాధర్న కార్యక్రమం నిర్వహించడం జరిగిన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రంపై సింగరేణి కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉన్నదని, కేంద్రానికి కేవలం 49 శాతం మాత్రమే ఉన్నదని, అలాంటి పరిస్థితులలో తాము చేయడం వీలుకాదాన్ని చెప్పి నెల తిరగముందే ప్రైవేటీకరణకు పావులు కదుపుతున్నారన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో వాకథాన్ నిర్వహించింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈ వాకథాన్ కు నేతృత్వం వహించారు.

అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సిడి)లను దూరంగా ఉంచడానికి మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం పై సానుకూల ప్రభావాలను కలిగించే ఆరోగ్యకరమైన అలవాట్ల గురించి అవగాహన కల్పించడం ఈ వాకథాన్ ఉద్దేశం. విజయ్ చౌక్ నుంచి కర్తవ్య పథ్ మీదుగా ప్రారంభమైన ఈ వాక్ ధాన్ ఇండియా గేట్ మీదుగా నిర్మాణ్ భవన్ కు చేరుకుంది. మెరుగైన ఆరోగ్యం కోసం నడక సాగిస్తున్న 350 మందికి పైగా ఔత్సాహికులు వాక్ ధాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తపోటు, మధుమేహం, మానసిక అనారోగ్యం , క్యాన్సర్ వంటి జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యలు 7 వ్యాధులను నివారించడానికి, నియంత్రించడానికి ఆరోగ్యకరమైన చురుకైన జీవనాన్ని అవలంబించాలని వారు ప్రతిజ్ఞ చేశారు.

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఒక ట్వీట్ లో, , ఆరోగ్యకరమైన భారతదేశం కోసం గౌరవ ప్రధాన మంత్రి దార్శనికత ను పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, వాక్ ధాన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వసుధైక కుటుంబం భారతీయ తత్వంగా మిగిలిపోయిందని, ఇక్కడ మనం కేవలం వ్యక్తిగతంగా కాకుండా అందరి పురోగతి గురించి ఆలోచిస్తామని ఆయన అన్నారు. కోవిడ్ సంక్షోభ సమయంలో, భారతదేశం ఎటువంటి వాణిజ్య లాభాలను పరిగణనలోకి తీసుకోకుండా అవసరమైన దేశాలకు వ్యాక్సిన్లు, వైద్య సామాగ్రిని అందించినప్పుడు ఈ వసుధైక కుటుంబం తత్వం మరింత గుర్తింపు పొందిందని అన్నారు. ప్రతి వాటాదారునికి సహాయం చేయడంలో భారతదేశం ముందంజలో ఉందని, ఈ స్ఫూర్తితో, భారతదేశం తన పౌరులు, ప్రపంచ ఆరోగ్యం కోసం పనిచేస్తోందని అన్నారు.

దేశ అభివృద్ధిలో ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ, "ప్రధాన మంత్రి నాయకత్వంలో, భారతదేశం ఆరోగ్యాన్ని అభివృద్ధితో అనుసంధానించింది" అనిడాక్టర్ మాండవీయ అన్నారు.

"ఆరోగ్యవంతులైన పౌరులు మాత్రమే ఆరోగ్యకరమైన సమాజాన్ని, అభివృద్ధి చెందిన దేశాన్ని సృష్టించగలరు. ఈ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో, అభివృద్ధి చెందిన ,ఆరోగ్యకరమైన భారతదేశాన్ని సృష్టించడానికి అందరం కలిసి పనిచేయాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను" అన్నారు.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ, వాకథాన్, యోగా లేదా ఇతర వ్యాయామాలు ఏదైనా సరే, మన యువత ఉత్సాహంగా ఈ శారీరక ఆరోగ్య ప్రక్రియలను తమ జీవితంలో అలవరచుకుంటున్నారని పేర్కొన్నారు.

ఆరోగ్యవంతుడు తమ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా సానుకూలంగా దోహదం చేస్తాడనే వాస్తవం నుండి "అందరికీ ఆరోగ్యం" భావన ఉద్భవించిందని ఆమె అన్నారు. ప్రవర్తనా మార్పులు, శారీరకంగా చురుకైన జీవనశైలిని ప్రోత్సహించే ఆరోగ్యకరమైన భారతదేశం కోసం గౌరవ ప్రధాన మంత్రి నాయకత్వంలో దేశం బలమైన సంకల్పాన్ని తీసుకుందని ఆమె పేర్కొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మంచి ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందేశాన్ని ఎప్పటికప్పుడు పునరుద్ఘాటిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, సైక్లింగ్ పట్ల ఆయన ఉత్సాహానికి గానూ "గ్రీన్ ఎంపి" గా పేరు పొందారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించమని ఆయన పౌరులను ప్రోత్సహిస్తున్నారు.

ప్రస్తుతం దేశంలోని మొత్తం మరణాలలో 63% కంటే ఎక్కువ ఎన్ సి డి లు ఉన్నాయని తెలిసిందే. పొగాకు వాడకం (ధూమపానం , ధూమపానం కానిది), మద్యపానం, పేలవమైన ఆహారపు అలవాట్లు, తగినంత శారీరక శ్రమ లేకపోవడం , వాయు కాలుష్యం వంటి ప్రధాన ప్రవర్తనా ప్రమాద కారకాలతో బలంగా సంబంధం కలిగి ఉన్నాయి.

ఎన్ సి డి ల అభివృద్ధికి ప్రధాన ప్రమాద కారకాలలో ఒకటి శారీరక నిష్క్రియాత్మకత. నేషనల్ ఎన్సీడీ మానిటరింగ్ సర్వే (ఎన్ఎన్ఎంఎస్) (2017-18) ప్రకారం, 41.3% మంది భారతీయులు శారీరకంగా నిష్క్రియాత్మకంగా ఉన్నారు. శారీరక శ్రమ గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి ఎన్సిడిల ప్రమాదాన్ని తగ్గించడమే కాదు. మానసిక ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాలను చూపుతుంది, చిత్తవైకల్యం ప్రారంభాన్ని ఆలస్యం చేస్తుంది.

ఎం ఒ హెచ్ ఎఫ్ డబ్ల్యూ జాయింట్ సెక్రటరీ విశాల్ చౌహాన్, డబ్ల్యూహెచ్ వో ఆగ్నేయాసియా రీజియన్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్, డబ్ల్యూహెచ్ వో ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, సఫ్దర్ జంగ్ హాస్పిటల్, రామ్ మనోహర్ లోహియా (ఆర్ ఎంఎల్) హాస్పిటల్, లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్ వంటి కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, నర్సులు, సిబ్బంది, విద్యార్థులు కూడా వాకథాన్ లో పాల్గొన్నారు.

పీఎం గతి శక్తి కింద మౌలిక సదుపాయాల అభివృద్ధికి నాలుగు ప్రాజెక్టులు చేపట్టాలని సిఫార్సు చేసిన ఎన్‌పిజి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:పీఎం గతి శక్తి కింద మౌలిక సదుపాయాల అభివృద్ధికి నాలుగు ప్రాజెక్టులు చేపట్టాలని నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్‌పిజి) 46వ సమావేశం సిఫార్సు చేసింది. డీపీఐఐటీ రవాణా విభాగం ప్రత్యేక కార్యదర్శి కార్యదర్శి శ్రీమతి సుమితా దావ్రా అధ్యక్షతన జరిగిన సమావేశం వివిధ ప్రతిపాదనలు పరిశీలించి నాలుగు ప్రాజెక్టులు సిఫార్సు చేసింది. సమావేశంలో టెలికమ్యూనికేషన్ శాఖ, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు,రైల్వే, పోర్ట్‌లు, షిప్పింగ్ మరియు జలమార్గాలు, పౌర విమానయాన, ఇంధన శాఖ, నీతి ఆయోగ్, రహదారి రవాణా, జాతీయ రహదారులు, పెట్రోలియం, సహజ వాయువు, నూతన పునరుత్పాదక శక్తి వంటి కీలక సభ్య మంత్రిత్వ శాఖల/ విభాగాల నుంచి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో రైల్వే శాఖ ప్రతిపాదించిన నాలుగు ప్రాజెక్టులను సమావేశం పరిశీలించి ఆమోదం తెలిపింది. సంపూర్ణ, సమగ్ర విధానంలో పీఎం గతిశక్తి మార్గ దర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టులను అమలు చేస్తారు. బహుళ ప్రయోజన ప్రాజెక్టుల నిర్మాణంతో సరుకులు, ప్రయాణీకుల రవాణా వేగంగా జరుగుతుంది.దేశంలో రవాణా వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుంది.

రాజస్థాన్ రాష్ట్రంలోని సవాయ్ మాధోపూర్ – జైపూర్ మధ్య బ్రాడ్–గేజ్ డబుల్ లైన్ నిర్మాణం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన ప్రాజెక్టు వివరాలు సమావేశం పరిశీలించింది. సవాయ్ మాధోపూర్ నుంచి జైపూర్ వరకు సుమారు 131 కిలోమీటర్ల మేరకు ప్రాజెక్టు అమలు జరుగుతుంది.ప్రాజెక్టు వల్ల మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. పూర్తయిన తర్వాత, ప్రాజెక్ట్ 2026-27 నాటికి లైన్ సామర్థ్యాన్ని 71% (మెయింటెనెన్స్ బ్లాక్ లేకుండా) , 80% (మెయింటెనెన్స్ బ్లాక్‌తో)కి మెరుగుపరుస్తుంది. జైపూర్–సవాయి మాధోపూర్ మార్గం ఢిల్లీ–ముంబై మార్గానికి ఫీడర్‌గా పనిచేస్తుంది. జైపూర్, దాని పరిసర ప్రాంతాలు, ముంబై, భారతదేశంలో దక్షిణ మరియు తూర్పు ప్రాంతాలను కలిపే ప్రాథమిక మార్గంగా ఈ మార్గం ఉపకరిస్తుంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇప్పటికే ఉన్న సింగిల్ లైన్ నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గించి అంతరాయం లేకుండా రాకపోకలు జరిగేలా సహాయపడుతుంది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఈశాన్య రైల్వేలో మహరాజ్‌గంజ్ మీదుగా ఆనంద్ నగర్ ఘుఘులీ మధ్య కొత్త బ్రాడ్–గేజ్ లైన్ నిర్మాణం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన ప్రాజెక్ట్‌ను సమావేశం సమీక్షించింది. ప్రతిపాదిత ప్రాజెక్టు ఆనంద్ నగర్ నుంచి సుమారు 53 కిలోమీటర్ల దూరంలో ఉంది. బ్రాడ్ గేజ్ (ఃఉ) మార్గాన్ని నిర్మించడం వల్ల ప్రాజెక్ట్ ప్రాంతం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని అంచనా వేశారు. గోరఖ్‌పూర్ జంక్షన్‌లో ఆగకుండా వాల్మీకినగర్ నుంచి మహరాజ్‌గంజ్ మీదుగా గోండాకు రైళ్లు నడిచేందుకు కొత్త లైన్ ప్రత్యామ్నాయ, దగ్గర మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ విభాగంలో ప్రస్తుతం రాకపోకలు రోడ్డు ద్వారా సాగుతున్నాయి. రైల్వే లైన్ నిర్మాణం వల్ల ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించడానికి వీలవుతుంది. అదనంగా, రైల్వే లైన్ సిమెంట్, ఎరువులు, బొగ్గు మరియు ఆహార ధాన్యాల తరలింపును సులభతరం చేస్తుంది, దీని వల్ల సంబంధిత పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయి. రైల్వే లైన్ నేపాల్‌కు సరుకు రవాణాకు సౌకర్యం అందిస్తుంది.

ఒడిశా రాష్ట్రంలోని జునాఘర్ నుంచి నబరంగ్‌పూర్ స్టేషన్ మధ్య కొత్త బ్రాడ్–గేజ్ లైన్ నిర్మాణం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన మరో ప్రాజెక్టును ఎన్‌పిజి పరిశీలించింది.జునాఘర్ నుంచి నబరంగ్‌పూర్ వరకు దాదాపు 116 కిలోమీటర్ల పొడవున్న రైల్వే లైన్ ఈ కొత్త లైన్ నిర్మించాలని ప్రాజెక్టులో ప్రతిపాదించారు. దీని వల్ల బైలడెలా ఇనుప ఖనిజం గనుల నుంచి రాయ్‌పూర్ ప్రాంతంలోని వివిధ ఉక్కు కర్మాగారాలకు 131 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది అని భావిస్తున్నారు. అదనంగా, ఈ ప్రాజెక్ట్ స్టీల్ ప్లాంట్ రవాణా అవసరాలు తీరుస్తుంది. బహుళ మార్గ రవాణా వ్యవస్థలో భాగంగా ఆర్వీ లైన్‌లోని జునాగర్ రోడ్, జైపూర్, కోరాపుట్, ఇతర గూడ్స్ షెడ్‌లలో గూడ్స్ షెడ్‌లు ఏర్పాటవుతాయి. ఈ కొత్త లైన్ విశాఖపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల నుంచి రాయ్‌పూర్ ప్రాంతంలోని వివిధ స్టీల్ ప్లాంట్‌లకు బొగ్గు తరలింపునకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. రోడ్డు– రైల్ రవాణా విధానం వల్ల జైపూర్,జునాఘర్ , నబరంగ్‌పూర్ మార్గంలో సరకుల రవాణా పెరుగుతుంది.

పశ్చిమ రైల్వేలో సరుకు రవాణా ఎక్కువగా ఉన్న మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్‌ను అభివృద్ధి చేయడానికి రైల్వే శాఖ ప్రతిపాదించిన ప్రాజెక్టు సమావేశం పరిశీలనకు వచ్చింది. మహారాష్ట్ర , గుజరాత్ రాష్ట్రంలోని 895 ఖీఐఓ, పశ్చిమ రైల్వే లోని నాలుగు ప్రధాన విభాగాలు ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి. దీనిలో భాగంగా రవాణా ఒత్తిడి ఎక్కువగా ఉన్న మార్గాలను ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే పశ్చిమ రైల్వే హై డెన్సిటీ నెట్‌వర్క్ (ఊఆఔ) మార్గాల్లో ఇప్పటికే ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ మంజూరు చేయబడింది లేదా ఉనికిలో ఉంది. ప్రాజెక్టు వల్ల రైల్వే మార్గం సామర్థ్యం పెరుగుతుంది. రైళ్లు గంటకు 110 నుంచి 130 కిలోమీటర్ల వేగం గా నడుస్తాయి. దీనివల్ల రైల్వేలకు ఖర్చు తగ్గడానికి, మొత్తం రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి వీలు కల్పిస్తుంది. ఉద్యా – జల్గావ్, అహ్మదాబాద్ – పాలన్‌పూర్, అహ్మదాబాద్ – విరామ్‌గామ్– సమాఖియాలీ మరియు విరామ్‌గామ్– రాజ్‌కోట్ విభాగాలలో ప్రయాణ సమయం, రైళ్లు అనుమతి కోసం వేచి చూడాల్సిన సమయం తగ్గుతాయి.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపైన కక్ష్య కట్టింది : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, ఏప్రిల్ 8: ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రికి "ఉత్తర యుద్ధం" ద్వారా ఉత్తరాలు పంపే కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో నేడు దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి కేసీఆర్ వ్యవసాయరంగ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నదన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ ఎరువులు విత్తనాలను సకాలంలో సరఫరా చేస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తుంటే.. మోడీ సర్కార్ రైతుల పైన అనేక ఆంక్షలు విధిస్తూ కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టాలంటే ధాన్యం కొనుగోలు చేయకూడదన్నారు. ఎరువులు విత్తనాల రేట్లు పెంచుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. కేంద్ర సర్కార్ వ్యవసాయంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నదన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఏమాత్రం సాయం చేయకపోగా, ఎట్లాగైనా దొడ్డి దారిన అధికారాన్ని చేజిక్కించుకోవాలని కుయుక్తులు పన్నుతుందన్నారు. ఈ ప్రాంతానికి కేంద్రం ద్వారా రావాల్సిన నిధులు కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్న విషయాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రభుత్వ సంస్థలన్నిటిని అమ్మేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దివాలా తీస్తున్న మోడీకి రైతులు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టద్దు, పంట స్థాయిని బట్టి ఎకరానికి కూలీ టోకెన్లు, మస్టర్ లో 100 పని దినాలు ఉండే విధంగా చూడాలన్నారు.

వ్యవసాయ కూలికి రోజుకు 257/- ఇవ్వాలని చట్టం ఉన్నప్పుటికీ ఏ ఒక్క కూలికి 100/- లకు మించడం లేదు. కనీస వేతన చట్టం ప్రకారం 8 గం.లు పని చేసిన కూలికి 480/- ఇవ్వాలని ఉన్నప్పటికి ఉపాది హామీ కూలీలకు మాత్రం కనీస కూలీ అందటం లేదు. సన్న, చిన్నకారు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతలతో కూలీలుగా వారే ఉంటున్నారు, కాబట్టి వ్యవసాయాన్ని అనుసందానం చేయటం వల్ల రైతులకు, కూలీలకు గిట్టుబాటు అవుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయనికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలనే అసెంబ్లీ తీర్మాణాన్ని అమలు చేయాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో సంబంధింత మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉ రైతులను కూడా పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేసి కేంద్ర ప్రభుత్వానికి పోస్టల్ కార్డుల ద్వారా సందేశాన్ని పంపి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రూ.4.కోట్ల 41 లక్షలతో వెంకటాపురం నుండి మహ్మదాపురం మీదుగా నర్సంపేట మండలం రాజేశ్వరావుపల్లి గ్రామం వరకు నూతన బిటి రోడ్డు పనులకు మంత్రితో ఉ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దానితో పాటు రూ. కోటి.20 లక్షలతో మహ్మదాపురం గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల సమస్యలు పట్టని మోదీ

నిజామాబాద్, ఏప్రిల్ 8: నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల సమస్యలు పట్టవని కేవలం రాజకీయ ప్రయోజ నాలు తప్ప మరొకటి లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు విమర్శించారు. శనివారం. భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర వర్యటన సందర్భంగా హైదరాబాద్ కు వస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపకపోవడంతో ప్రధాన మోడీ పర్యటన నిర సిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ఖమ్మం జిల్లా బయ్యారం ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇచ్చి, వరంగల్ జిల్లా ఖాజీపేట ప్రాంతంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా గిరిజన యూని వర్సిటీని, ఆర్టికల్చర్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పరని పేర్కొన్నారు.

నిజామాబాద్ జిల్లా పసుపు బోర్డును ఎంపీ గెలిచిన ఐదు రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇందులో ఏ ఒక్క హామీని అమలు జరపకపోగా ప్రజలపై బారాలను వేస్తూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాల కల్పనలో విఫలమ య్యారని వాపోయారు. ప్రజల పైన భారాలు మోపటంతో పాటు వైశ్యామ్యాలను పెంచి మతోన్మాద విధానాలతో రాజకీయ లబ్ధి కోసం నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఇచ్చిన హామీని అమలు చేసి మోడీ కి తెలంగాణ పర్యటనకు హక్కు లేదని విమర్శించారు. జిల్లా రైతాంగం ఎంతగానో ఎదురు చూసిన పసుపు బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో పాటు మూసివేసిన ఎక్క

సింగరేణిని వేలం వేస్తే మహోద్యమం తప్పదు : మంత్రి పువ్వాడ

ఖమ్మం,ఏప్రిల్ 8:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణకు సింగరేణి ఒక ఆర్థిక, సామాజిక జీవనాడి లాంటిదని, కేంద్రం బొగ్గు గనులను ప్రైవేటీకరణ కుట్రలకు తెర లేపిందని, ఖమ్మం జిల్లా సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణ్‌పల్లి, పెనగడప గనులకు మరోసారి వేలంకు నోటిఫికేషన్ చేసిందని ఆయా ప్రక్రియలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మహోద్యమం చేపడతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. ఃఖీూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఃఖీూ పార్టీ మరియు ఃఉఖూ అధ్వర్యంలో చేపట్టిన నిరసన, మహాధర్నాలో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణకు నిరుల గని అయిన మన బొగ్గు గనులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా బొగ్గు గనుల ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేసుకుని, ప్రజల ప్రయోజనాలు, వ్యవసాయం కోసం రైతులకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఎన్నో లక్షల మందికి ఉపాధిని కల్పించిందని, రోడ్లు, విద్యాలయాలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి మనకు అశ్రమాన్ని కల్పించిందన్నారు. నేడు కేంద్రం అనాలోచిత నిర్ణయం వల్ల సింగరేణిని మనకు దూరం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంది అని కేంద్ర ప్రభుత్వం పై మంత్రి ధ్వజమెత్తారు. సింగరేణిని ప్రైవేటీకరిస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని, బొగ్గు గనుల్లో వచ్చే లాభాలను పంచే సంస్థ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారని, వారసత్వ ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, నియామకాల్లో రిజర్వేషన్లు, బోనస్‌లు, అలవెన్సులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు రద్దవుతయన్నారు.

సింగరేణి ఉద్యోగులకు అత్యధిక బోనస్ ఇచ్చిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయాడని, ఇది నహించలేని కేంద్రం దాని అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీ రామ రక్షగా ఉన్నాడు కాబట్టే ఇప్పటిదాకా సింగరేణి ఇంకా మిగిలి ఉందని లేకపోతే దాన్ని ఇప్పటికే కార్పొరేట్ లకు దరాదత్తం చేసి ఉండేవారని పేర్కొన్నారు. సింగరేణి నీ ప్రైవేటీరణ చేయమని చెప్పి మళ్ళీ గనులకు వేలంకు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. సింగరేణి ఏ విధంగా ప్రైవేటు పరం చేస్తారో మేము కూడా చూస్తామన్నారు. ప్రతి ఏడాది లాభాలలో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టకుండా కుట్రలతోనే సమర్థవంతమైన అధికారులను తప్పిస్తారాని తప్పించేందుకు కేంద్రం కుట్రలు చేస్తారని అన్నారు. విదేశాలకు ముందు మోడీ వెళతారు ఆ తరువాత అదాని వారి వెనకాల పోతారని, నీ స్నేహితులైన ఆదానికి ప్రభుత్వ సంస్థలను బంగారు పళ్లెంలో పలహారంలా పెడతావని, కేవలం వాళ్లకు మేలు చేసేందుకే ప్రభుత్వ అసుతులను, ప్రభుత్వ సంస్థలను అమ్మి వారికి లాభం చేకూర్చడం సిగ్గుచేటన్నారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి పంపాలని కేంద్ర ప్రభుత్వం ముఖ్యఉద్దేశం అని అన్నారు.. సింగరేణి తెలంగాణ ప్రజల హక్కు. ఇది ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. దీన్నీ అమ్మాలని చూస్తే తెలంగాణ సమాజం గుండెల్లో రగులుతున్న అగ్నిని మీరు చూడల్సి వస్తుందని హెచ్చరించారు. వందే భారత్ రైళ్ళను ఇప్పటికే 10సార్లకు పైగా ప్రధాని మోడీ ప్రారంభించారని, ఒకే రైలును ఎన్ని సార్లు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. సింగరేణి వేలం విషయంపై కేంద్రం వెనకి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని, ఃఖీూ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ , రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ నేతృత్వంలో మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే వనమా వింధుకు హాజరైన బీఆర్ఎస్ ముఖ్యనేతలు

ఖమ్మం,ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు స్వగృహంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వనమా వారికి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ విందు భోజనంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, ఎమ్మెల్యే రాములు నాయక్, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సుడా చైర్మన్ విజయబాబు, ఖమ్మం మేయర్ నీరజ, మున్సిపల్ చైర్ పర్సన్ కావు సీతాలక్ష్మి, ఆఎ వెంకటేశ్వర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, పెద్దమ్మ గుడి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటే సరైనది

- అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తో దర్యాప్తును వ్యతిరేకించిన శరద్ పవార్

న్యూఢిల్లీ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తో దర్యాప్తు జరిపించాలంటూ విపక్షాలు చేస్తున్న డిమాండ్‌తో నేషనల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ విభేదించారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటే సరైనదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అదానీ అంశం పార్లమెంటు రెండోవ విడత బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర రభసకు దారితీసి సభాకార్యక్రమాల ప్రతిష్టంభనకు దారితీసింది. అదానీ అంశంపై జేపీసీకి విపక్షాలు పట్టుపట్టగా, దానిని అధికార పార్టీ సభ్యులు ప్రతిఘటించారు.

జేపీసీకి మద్దతిచ్చిన మాట నిజమే...

కాగా, అదానీ అశంపై జేపీసీ దర్యాప్తునకు తమ పార్టీ మద్దతిచ్చినమాట నిజమేనని, అయితే, జేపీసీపై అధికార పార్టీ ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంటుందని, అందువల్ల నిజం బయటకు రావాలంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్యానల్ ఏర్పాటే మెరుగైన మార్గంగా తాను భావిస్తున్నట్టు శరద్ పవార్ చెప్పారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు అంశాలు మరింత కీలకం...

కేంద్ర ప్రభుత్వంపై ఆయుధాలు ఎక్కుపెట్టేందుకు విపక్షాలు అంబానీ-అదానీల అంశాన్ని ఆయుధంగా చేసుకుంటున్నాయని, అయితే దేశానికి వాళ్ల కంట్రిబ్యూషన్ గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని పవార్ అన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుల, రైతు సమస్యలు వంటి అంశాలు మరింత కీలకమని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో విపక్షాల ఐక్యత కోసం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో కీలక పరిణామాలపై మాట్లాడుతూ, అన్ని అంశాలనూ సమావేశంలో చర్చించామని చెప్పారు. కొన్ని అంశాలపై అంగీకారానికి రానప్పటికీ, ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను సమావేశంలో చెప్పడం జరిగిందని వివరించారు.

పవార్ వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన...

అదానీ అంశంపై జేపీసీ దర్యాప్తు కంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ మెరుగ్గా ఉంటుందంటూ శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలపై ఉద్ధవ్ ధాకరే వర్గం సీనియర్ నేత సంజయ్ రౌత్ స్పందించారు. జేపీసీ చైర్మన్‌గా బీజేపీకి చెందిన వారు ఉంటారని, ఆ కారణంగా జేపీసీ వల్ల పెద్దగా ఒరిగేదేమీ ఉండదని అభిప్రాయపడ్డారు. అదానీపై టీఎంసీ, ఎన్‌సీపీలకు వారి సొంత అభిప్రాయాలు ఉన్నాయని, అయితే విపక్ష ఐక్యతపై వీటి ప్రభావం ఉండదని రౌత్ వ్యాఖ్యానించారు.

భారతదేశంలో మొదటిసారిగా ప్రివెంటివ్ హెల్త్‌పై ప్రధానమంత్రి మోదీ దృష్టి సారించారు: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:కేంద్ర సైన్స్‌అటెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎంఓఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ..గత డెబ్బై ఏళ్లుగా దేశంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోని "ప్రివెంటివ్ హెల్త్ కేర్"పై తొలిసారిగా దృష్టిపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేవలం రెండేళ్ల వ్యవధిలో భారత్ రెండు డీఎన్ఏ వ్యాక్సిన్‌లు, ఒక నాసికా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయగలిగిందని చెప్పారు.

అమృత్‌కాలకు రూపశిల్పులుగా యువత పాత్ర మరియు బాధ్యత ఉందని మంత్రి ఉద్ఘాటించారు. యువత శక్తి మరియు సామర్థ్యాన్ని దేశ నిర్మాణంలో ఉపయోగించాల్సారు. జిఎంసి జమ్మూలో ముఖ్య అతిథిగా థైరోకాన్‌లో పాల్గొన్న ప్రతినిధులను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ విషయం చెప్పారు.

జమ్ము డాక్టర్స్ ఫౌండేషన్ ఎండోక్రినాలజీ విభాగం, జమ్మూ ప్రభుత్వ నూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌తో కలిసి థైరోకాన్ సిఎంఈ నిర్వహించడంపై జమ్మూ ప్రిన్సిపల్ జీఎంసీ డాక్టర్ శశి సుదన్ శర్మ కృషిని డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు. "థైరోకాన్‌లో నవీకరణలు" థైరాయిడ్ రుగ్మతలతో బాధపడుతున్న రోగుల క్లినికల్ నిర్వహణలో పురోగతిని ప్రతిబింబిస్తాయి. భారతదేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే జమ్మూ కాశ్మీర్‌లో థైరాయిడ్ రుగ్మతలు సాధారణ ఆరోగ్య సమస్య అని ఆయన పేర్కొన్నారు. 2019లో జర్నల్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ క్లినికల్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, జమ్మూ మరియు కాశ్మీర్‌లో థైరాయిడ్ రుగ్మతల ప్రాబల్యం దాదాపు 12.3% ఉంది. హైపోథైరాయిడిజం అత్యంత సాధారణ రకం అని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా రెండు సమస్యలను ఫ్లాగ్ చేశారు. అందులో మొదటిది పెరుగుతున్న రోగనిర్ధారణ సామర్థ్యాల కారణంగా క్లినికల్ మెడిసిన్ బోధన నుండి మారడం. ఇప్పుడు పరీక్ష నివేదికలను పొందిన తర్వాత క్లినికల్ వివరాలు ఊహించబడ్డాయి. రెండవ అంశం భారతీయ పరిశోధన, భారతీయ డేటా మరియు భారతీయ సమస్యలకు భారతీయ పరిష్కారం అవసరం అని తెలిపారు. భారతీయ డేటాను ఉపయోగించి పశ్చిమ దేశాలను కూడా ప్రస్తావించారు. భారతదేశ వైద్య ఆరోగ్య సమస్యలకు స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి విభిన్నమైన భారతీయ డేటాను ఉపయోగించడం ఈ కాలపు అవసరమన్నారు.

వైద్య సోదరుల మధ్య ఏకీకరణ ప్రాముఖ్యతను డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కి చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాల జమ్మూ ప్రాంత మొత్తం ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో ఎల్లప్పుడూ ముందుంది అని చెప్పారు. ఈ ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌లు అత్యాధునిక థైరాయిడ్ వ్యాధుల పరిశోధన మరియు చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు. అందుకు వనరులకు కొరత లేదని కొత్త భారతదేశం ఆరోగ్య సంరక్షణలో అవకాశాల యుగం అని చెప్పారు. గంజాయి ఆధారిత నొప్పి నివారణ మందులు మరియు ఎండీఆర్-టీబీ వంటి ప్రత్యేక పరిశోధన ప్రాజెక్టుల కోసం ఐఐఎం జమ్మూ జీఎంసీ జమ్మూతో సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగా ఎయిమ్స్ జమ్మూ సాంకేతిక అభివృద్ధి కోసం ఐఐటీ జమ్మూ మరియు మార్కెటింగ్ కోసం ఐఐఎం జమ్మూతో ఎంఓయూ కుదుర్చుకుంది.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి లెఫ్టినెంట్ జనరల్ (డా.) నరేంద్ర కొత్వాల్, డైరెక్టర్ ఉ కమాండెంట్ ఏఎఫ్ఎంసీ, పూణే; డా. శశి సుధన్ శర్మ ప్రిన్సిపాల్ ఉ డీన్ జీఎంసీ, జమ్మూ; ఆర్గనైజింగ్ చైర్మన్ డా. రత్తన్ పి కుద్యార్ రిటైర్డ్, హెచ్ఓడి మెడిసిన్ఉ డైరెక్టర్ ప్రిన్సిపల్ ఏఎన్‌సిఓఎంఎస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.సుమన్ కొత్వాల్ అసిస్టెంట్.ప్రొఫెసర్ ఎండోక్రినాలజీ జీఎంసీ, జమ్మూ పాల్గొన్నారు.

లీకేజీల వ్యవహారాలను అరికట్టడంలో బీఆర్ఎస్ సర్కార్ సక్సెస్ అయ్యిందా..?

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో ప్రకంపనలు రేపిన వరుస పేపర్ లీకేజీల వ్యవహారాలను అరికట్టడంలో బీఆర్ఎస్ సర్కార్ సక్సెస్ అయ్యిందా..? టీఎస్‌పీఎస్సీ పేపర్లు మొదలుకుని నిన్న, మొన్నటి టెన్త్ పేపర్ల లీకేజీల వరకూ బీజేపీ హస్తముందని పదే పదే ఆరోపించడం, ఆ తర్వాత అరెస్ట్ లు చేయడంలో ఆంతర్యమేంటి..? అసలు ఈ పేపర్ లీకేజీల గురించి ఎవరు ఆరోపణలు చేసినా సరే వెనువెంటనే నోటీసులు ఇవ్వడమేంటి..? ప్రతిపక్షాలైన బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేయడంలో భాగంగానే గులాబీ బాస్ ఇలా చేశారా..? ఇదంతా పక్కా వ్యూహంతోనే ఎన్నికల వ్యూహకర్త చేయిస్తున్నారా..? అసలు ఈ పేపర్ లీకేజీ ఎపిసోడ్‌లపై బీజేపీ, కాంగ్రెస్ ఏమనుకుంటోంది..? బీఆర్ఎస్ ఎలా ఫీలవుతోంది..? ఈ మొత్తమ్మీద ఈ ఘటనలను

దేశంలో మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా సరే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతుంటాయ్. ఏదైనా విషయంపై అటు అధికార పార్టీ అయినా.. ఇటు ప్రతిపక్ష పార్టీల నేతలు మీడియా ముందుకొచ్చారంటే ఇక కౌంటర్లే.. కౌంటర్లు.

ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కానీ.. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కానీ మీడియా ముందుకొచ్చారో అధికార పార్టీ తరఫున ఎంత మంది ప్రెస్‌మీట్స్ పెడతారో లెక్కే ఉండదు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో జరిగిన పేపర్ లీకేజీలో బీజేపీ హస్తం ఉందని తెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే తెలంగాణలో చోటుచేసుకుంది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ కార్యకర్త హస్తం ఉందని.. మొత్తం చేసింది అతడేనని బీఆర్ఎస్ మొదట్నుంచీ ఆరోపిస్తూ వస్తోంది. ఇటు బీఆర్ఎస్ కార్యకర్త పనే అంటూ ఫొటోలతో సహా బీజేపీ రిలీజ్ చేసింది. దీంతో పేపర్ లీకేజీ కాస్త పొలిటికల్ లీకేజీగా మారిపోయింది. ఆ తర్వాత వరుస అరెస్ట్‌లు, నోటీసులతో అటు సిట్ (ఇటు ఈడీ ఒక్కసారిగా దూకుడు పెంచడంతో మొత్తం 17 మందిని అదుపులోనికి తీసుకున్నారు. మరోవైపు ఈ లీకేజీకి సంబంధించి రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. ఈ వ్యవహారం ఇంకా కొలిక్కి రాకముందే.. పదో తరగతి క్వశ్చన్ లీక్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. అది కాస్త రచ్చ రచ్చగా మారింది. సీన్ కట్ చేస్తే.. ఇదంతా బండి సంజయ్) అరెస్ట్ దాకా వెళ్లింది. సంజయ్‌ను అరెస్ట్ చేసిన టైమ్‌లో ఎంత సీన్ జరిగిందో మీడియాలో అందరూ చూసే ఉంటారు. పేపర్ లీకేజీ వ్యవహారాల్లో ఎక్కడికక్కడ నిందితులను అరెస్ట్ చేయడంలో సీఎం కేసీఆర్ గ్రాండ్ సక్సెస్ అయ్యారని బీఆర్ఎస్ శ్రేణులు సంబరపడిపోతున్నాయి. సోషల్ మీడియా వేదికగాఎక్కడ చూసినా ఇవే పోస్టులు. లీకుల కథలో ఎంతటివారినైనా సరే కేసీఆర్ సర్కార్ తొక్కివట్టి నారతీసిందని వీరాభిమానులు తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఢిల్లీ వేదికగా బీజేపీ చెయిస్తున్నదని జనాల్లోకి ఓ రేంజ్‌లో తీసుకెళ్లింది బీఆర్ఎస్. ఇదే టైమ్‌లో టెన్త్ పేపర్ లీకేజీలో బండి సంజయ్ హస్తం ఉందని ఏకంగా అరెస్ట్ చేయడంతో అసలు ఇదంతా ఎవరు చేస్తున్నారు.. ఏంటనేది అర్థం కాని పరిస్థితి. అయితే ఇదంతా బీజేపీనే చేయిస్తోందని.. ఇందులో ప్రతిచోటా బీజేపీ హస్తం ఉందని జనాల్లోకి తీసుకెళ్లడంలో మాత్రం బీఆర్ఎస్ మాత్రం సక్సెస్ అయ్యిందని పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. ఎన్నికలకు సమయం కూడా ఆసన్నం అవుతుండటంతో సరిగ్గా బీజేపీ దొరికింది కదా అని కమలనాథులను కక్ష్యగట్టి మరీ కేసీఆర్ ఉక్కిరి బిక్కిరి చేశారనే ఆరోపణలు లేకపోలేదు. అంతేకాదు బండి సంజయ్ తర్వాత చాలా మంది బీజేపీకి చెందిన నేతలను అరెస్ట్ చేయడం, నోటీసులు ఇవ్వడంతో మరింత పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. బీజేపీ మాత్రం ఇదంతా బీఆర్ఎస్ తమకు ఎన్నడూ లేనంతగా వైలేజ్ ఇస్తోందని చెప్పుకుంటోంది. కేసీఆర్ పతనం ప్రారంభం అయ్యింది కాబట్టే ఇలా వ్యవహరిస్తున్నారని గల్లీ నుంచి ఢిల్లీ వరకూ బీజేపీ మార్మోగిస్తోంది. ఇవన్నీ తమకు రానున్న ఎన్నికల్లో కచ్చితంగా కలిసొస్తాయని.. ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదని బీజేపీ కార్యకర్తలు సైతం సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే.. బీఆర్ఎస్‌కు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న ప్రశాంత్ కిశోర్ ఇదంతా చేయిస్తున్నారనే టాక్ కూడా నడుస్తోంది. ఆయన ఉన్నది లేనట్లుగా.. లేనిది ఉన్నట్లుగా చిత్రీకరించడంలో దిట్ట అనే ఆరోపణలు బోలెడన్ని ఉన్నాయి. ఎన్నికలకు కూడా ఏడాది మాత్రమే సమయం ఉండటంతో ఇలాంటి ట్రిక్స్ అన్నీ పీకే టీమ్ చేయిస్తోందని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. గతంలో పశ్చిమ బెంగాల్‌లో తృణముల్ కాంగ్రెస్‌కు కూడా పీకే వ్యూహకర్తగా పనిచేశారు. అప్పట్లో బెంగాల్‌లో కూడా ఇలాంటి వ్యవహారాలు నడిచాయని ఇప్పుడే అవే తెలంగాణలోనూ అప్లయ్ చేస్తున్నారనే ఆరోపణలు ప్రతిపక్ష పార్టీల నుంచి వస్తున్నాయి. ఇలా ప్రత్యర్థులను ఉక్కిరి బిక్కిరి చేయడంలో తెలంగాణలో కేసీఆర్ సక్సెస్ అయ్యారని వార్తలు వస్తున్నాయి. ఇంత జరిగిన తర్వాత బీజేపీకి అస్సలు ఓట్లు పడే పరిస్థితి లేదని.. కచ్చితంగా బీఆర్ఎస్‌కు ఎదురేలేదని పార్టీ పెద్దలు చెప్పుకుంటున్నారట. అయితే.. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ మధ్య నిరుద్యోగులు మాత్రం నగిలిపోతున్నారు. ఇంత జరిగిన తర్వాత నిరుద్యోగులు అంతా ఎటువైపు అడుగులేస్తారు..? యూత్ ఎవరికి పట్టం కడతారనే విషయం పైనున్న పెరుమాళ్లకే ఎరుక.

మొత్తానికి చూస్తే.. బీఆర్ఎస్ మాత్రం తెగ సంబరపడిపోతోంది.. ఇటు బీజేపీ సైతం కేసీఆర్ అన్ని చేసినా తమకు ఫేవర్‌గానే ఉన్నాయని రానున్న రోజుల్లో తామేంటో చూపిస్తామన్నట్లుగా కమలనాథులు ఉన్నారు. ఇవన్నీ సరే.. ఇంత చేస్తున్న ఈ పార్టీలకు ఓట్లు ఎంత మాత్రం వస్తాయో ఏంటో మరి. ఫైనల్‌గా జనాలు మరీ ముఖ్యంగా తెలంగాణ యువత రానున్న ఎన్నికల్లో ఎవర్ని గెలిపిస్తుందో.. ఏ పార్టీని గద్దెనెక్కిస్తుందో తెలియాలంటే ఎన్నికలు పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే మరి.

అడవుల్లో 9 మంది అక్రమ చొరబాటుదార్ల అరెస్టు

తిరుపతి, ఏప్రిల్ 8: ఇనుప గొడ్డళ్లతో కడప జిల్లా ఫారెస్టు పరిధిలో అక్రమంగా అడవుల్లోకి చొరబడుతున్న 9మందిని రాత్రి అరెస్ట్ చేసినట్టు ఎర్రచందనం అక్రమ నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు శనివారం తెలిపారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఎస్ఐ ఆలీ బాషా, మురళీధర్ రెడ్డి టీమ్ కడప జిల్లా రాజంపేట చేరి, నందలూరు వైపు వెళుతుండగా, సిద్దవటం బాకరాపేట రేంజి మండపల్లి వద్ద కొందరు వ్యక్తులు అడవుల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు.

వీరిని చుట్టుముట్టి వారిని అడువులో తీసుకుని వారి వద్ద ఉన్న ఇనుప గొడ్డళ్లు, ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వారిని సిద్దవటం మండలానికి చెందిన మాచుపల్లి మహేష్ (30), నాసరి సుబ్బరాయుడు (46), పుల్లంపేటకు చెందిన కత్తి నాగరాజు (34), కుమ్మితి గంగాదర్ (40), షేక్ హుసేన్ బాషా (30), దూదేకుల చిన్న హుసేన్ (34), దుదేకుల హుసేనయ్య (53), దూదేకుల హుస్సేని (31), అనకల బాల సుంకన్న (35) గా గుర్తించారు. ఎర్రచందనం చెట్లను నరికేందుకే వెళుతున్న వారిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన ఎస్ఐ బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

మోదీ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం,ఏప్రిల్ 8: (నేటి నిజం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ సహకరించడం లేదని మోదీ పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ ధ్వజమెత్తారు. తెలంగాణలో కుటుంబ పాలన అంటున్న మీరు మీ బీజేపీలో కుటుంబ సభ్యులు లేరా? అని నిలదీశారు. మహారాష్ట్ర మాజీ సీఎం, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఎవరు..? వీయూష్ గోయల్, సింధియా,అనురాగ్ ఠాకూర్ ఎవరు? అని ప్రశ్నించారు. రాజ్‌నాథ్ సింగ్ కొడుకు ఎమ్మెల్యే, అమిత్ షా కొడుకు బీసీసీఐ ప్రెసిడెంట్ కాదా..? వీళ్లు కుటుంబ సభ్యులు కాదా..? అని ప్రశ్నించారు. కేటీఆర్,హరీశ్‌రావు,కవిత తెలంగాణ ఉద్యమంలో యాక్టివ్‌గా పని చేశారని,తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం కష్టపడి పని చేసి ఈ స్థాయికి వచ్చారని తెలిపారు. మరి బీజేపీ నేతలు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి మోదీ బద్ధ వ్యతిరేకి అని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. జాతీయ రహదారులపై ఒక్క ప్రకటన కూడా చేయలేదని, గిరిజన యూనివర్సిటీ ఊసే లేదని,వందే భారత్ రైలును ఎన్నిసార్లు ప్రారంభిస్తారనిదుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలు,రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఆసరా పెన్షన్లు, రైతుబంధు పథకాల్లో అవినీతి ఉందని మోదీ మాట్లాడటం సరికాదని లక్ష్మణ్ నాయక్ మండిప డ్డారు. జన్ ధన్ ఖాతాలన్నారు,మరి వారి ఖాతాల్లో ఎందుకు డబ్బులు వేయలేదు? అని ప్రశ్నించారు. అవినీ తిపరులను పట్టుకొస్తాం అన్నారు. ఎక్కడ పట్టుకొచ్చారని నిలదీశారు. అవినీతిపరులు విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారని వారిచ్చిన డబ్బులతో ఇక్కడ ప్రభుత్వాలను కూల్చుతున్నార ని లక్ష్మణ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

10 రోజుల ఢిల్లీ పోరాటం విజయవంతం

హైదరాబాద్ ఏప్రిల్ 8 : 10 రోజుల ఢిల్లీ పోరాటం విజయవంతం కావడం పట్ల ఇబిసి ఐక్యవేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాణి రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. 10 రోజుల ఢిల్లీ పోరాటం విజయవంతం కావడం పట్ల బిసి భవన్ లో కేకు ను కట్ చేసి రాజ్యసభ సభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాణి రెడ్డి మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టడానికి పార్లమెంటు లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు గత పది రోజులుగా వేలాది మందితో ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, పార్లమెంటు ముట్టడి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం లో తెలంగాణా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక , ఒరిస్సా కు చెందిన వేలాదిమంది నాయకులూ, కార్యకర్తలు ఈ ఉద్యమంలో పాల్గొనడం రాజ్యసభ సభ సభ్యులు ,జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక

అవతార్ మెహర్ బాబా 60వ జయంతి ఉత్సవాలు

ఖమ్మం,ఏప్రిల్ 8: (నేటి నిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ లో అవతార్ మెహర్ బాబా 60వజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలు పైగా అవతార్ మెహర్ బాబా ఉత్సవాలు జరుపుతున్నామని,బాబా యొక్క దివ్య ప్రేమ మరియు సత్య సందేశాన్ని వ్యాప్తి చేయడంలో ఖమ్మం నగరం ఒక వెలుగు వెలిగిందని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా..!ఏమి చేస్తున్నా..!నా ప్రత్యక్ష సన్నిధిలో నాతో ఎల్లప్పుడు మీరందరూ ఉంటారని ఎక్కడైతే ఇద్దరూ లేక అంతకంటే ఎక్కువమంది నన్ను తలుచుకుని స్మరించుకుంటారో అక్కడ నేను ఎప్పుడూ ఉంటానని అవతార్ మెహర్ బాబా చెబుతూ ఉండేవాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాబా ప్రేమే మనందరికీ మార్గదర్శమని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మరింత దగ్గరగా సన్నిహితంగా నడుచుకోవాలి సూచించారు. ఈ మెయిల్ రాయిని స్మరించకుండా భవిష్యత్తు వైపు చూస్తున్నప్పుడు బాబా ప్రేమ జ్వలాని మనసులో రగిలించడం అనే ప్రముఖ్యమైన విషయాన్ని ఎల్లప్పుడు మర్చిపోకూడదు అని ఇది బాబా యొక్క ప్రేమతో సంబంధం ఏర్పాటుచేసుకోవడానికి సాధకులకు పవిత్రమైన స్వర్గధామంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అవతార్ మెహర్ బాబా జయంతి ఉత్సవాల ప్రెసిడెంట్ ఆర్. రామచంద్రయ్య, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిటైర్ ప్రొఫెసర్ బి.కోటేశ్వరరావు, జేఎస్ఎన్ సుబ్బరామయ్య, మాలిడి కృష్ణనారాయణ, బి.కృష్ణనారాయణ, ఎం నాగేశ్వరావు, ఖమ్మం పబ్లిక్ స్కూల్ చైర్మన్ దలువాయి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రతీక వేములవాడ పట్టణం

-శాసనసభ్యులు చెన్నమనేని రమేష్
-రన్ ఫర్ జీసస్ కార్యక్రమంకు హాజరైన ఎమ్మెల్యే

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): అన్ని మతాలకు ప్రతీకగా వేములవాడ పట్టణం నిలుస్తోందని శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ అన్నారు. గుడ్ ఫ్రైడే

సందర్భంగా మూడు రోజుల పండుగ లో భాగంగా రన్ ఫర్ జీసెస్ కార్యక్రమంలో శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ యొక్క ముఖ్య ఉద్దేశం లోక కళ్యాణం, లోకంలో శాంతి అన్నారు. రన్ ఫర్ జీసస్ మూడు రోజుల పండగ అని, వేములవాడలో ఈ పండగ చేసుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో కులం, మతం, జాతి తేడా లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అన్ని రంగాల్లో వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. వేములవాడ పట్టణం యొక్క గొప్పతాన్ని మన ఆశయాలను, ఆకాంక్షలను, నమ్మకన్నీ మన యొక్క హక్కులను, బాధ్యతలను తెలియజేసుకుంటూ ఎవరి ఆధ్యాత్మికతను వారు చాటి చూపుతూ అభివృద్ధి లో సంక్షేమంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి గుడ్ ఫ్రై డే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి-రాజు, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస్, కో-ఆప్షన్ మెంబెర్ నీరటి సువర్ణ-మల్లేశం, క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు స్యామ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దారుస్సలాంలో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని మర్యాద పూర్వకంగా కలిసిన గులాం అహ్మద్ హుస్సేన్

-కరీంనగర్ తాజా రాజకీయ పరిణామాలపై సమాచారం అందజేత
-వక్ఫ్ బోర్డు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కృతజ్ఞతలు

కరీంనగర్, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్లో గత కొన్ని రోజులుగా జరిగినటువంటి తాజా రాజకీయ పరిణామాలు, పలు కీలక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని హైదరాబాద్ లోని ఎంఐఎం కేంద్ర కార్యాలయం దారుస్సలాంలో శనివారం కలిసి కూలంకషంగా వివరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని, పార్టీ విస్తరణకు కంకణబద్ధులై కృషి చేయాలని, పార్టీకి కమిటీ, కార్యకర్తలు వెన్నెముక అని వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డులో ఏండ్ల తర బడి తాత్కాలికంగా పనిచేస్తున్నటు వంటి ఉద్యోగులను క్రమబద్ధీకరించిన విషయమై, క్రమబద్ధీకరణ కాబడినటు వంటి వక్ఫ్ బోర్డ్ ఉద్యోగులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సారధ్యంలో, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీనీ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ, నీతి నిజాయితీగా, సమాజ సేవ కోసం అంకితం కావాలని, అనవసరమైనటువంటి విషయాల జోలికి వెళ్లకుండా పద్ధతిగా ఉద్యోగ జీవితాన్ని గడపాలని, క్రమబద్ధీకరణ కాబడిన వక్ఫ్ బోర్డు ఉద్యోగులకు బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దిశా నిర్దేశం చేశారన్నారు.

ప్రపంచంలో అన్నింటికన్నా సహకార శక్తి బలమైనది : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 8: ప్రపంచలో అన్నింటికన్నా సహకార శక్తి అత్యంత బలమైనదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సహకార సంఘాల ద్వారా 208 మంది రైతులకు రూ.2.30 కోట్ల విలువైన వివిధరకాల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సమష్టి పెట్టుబడితో కష్టపెడితే ఏ కార్యక్రమైనా విజయవంతం అవుతుందన్నారు.

పాలమూరులో వేరుశెనగ, కంది, పప్పుశెనగ పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.నష్టాల సాకుతో ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్ర మోదీ విక్రయిస్తున్నారని ఆరోపించారు.నడిపే ప్రణాళిక, మనసు లేక కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాలకవర్గాలు వినూత్న ఆలోచనలతో సహకార సంఘాల ఆదాయం పెంచాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వరి కొనుగోళ్లు, వ్యవసాయ యాంత్రీకరణ వ్యాపారంపై సహకార సంఘాలు దృష్టి పెట్టాలన్నారు. పాడి రైతుల సహకార సంఘం అమూల్ దేశానికే ఆదర్శంగా ఉన్నదని కొనియాడారు. మహారాష్ట్రలో రైతుల సారథ్యం లోని సహకార సంఘాల చక్కెర పరిశ్రమలు విజయవంతంగా నడుస్తున్నాయని. ఒక్కొక్క పరిశ్రమ విలువ రూ.300 కోట్ల నుంచి రూ.1500 కోట్ల విలువ చేస్తుందన్నారు. తెలంగాణలో రైతుల భాగస్వామ్యంతో సహకార సంఘాల ద్వారా ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటు ఒక్క పరిశ్రమ మొదలైతే వందల పరిశ్రమల ఏర్పాటుకు అదే నాంది అవుతుందని అన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): సైబర్ నేరాలకు గురైతే చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి లేదా సోషల్ మీడియా గ్రూప్స్ లో అధిక లాభాలు ఆశ చూపించే మెసేజెస్ నమ్మి మోసపోవద్దని, సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చు అని, జిల్లా పరిధిలో ఏరకమైన సైబర్ నేరాలు జరుగుతున్నాయో పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారన్, ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని అతని నుండి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేయడం జరుగుతుందన్నారు. భయం ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ, పాన్ కార్డు కానీ, ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ ఉపయోగం పెరగడం వల్ల ప్రతి వ్యక్తి ఏదో అవసరానికి ఫోన్లు వాడడం జరుగుతుందని అన్నారు. అదే అదునుగా సైబర్ నేరగాళ్లు మన వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించి మన బ్యాంకులు, వ్యాలెట్స్ ఇతర వాటి నుండి డబ్బులు సులువుగా దోచేస్తున్నారన్నారు. కావున వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదని, ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారన్నారు. ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చన్నారు.

అనుమానాస్పద మెస్సేజ్ లు, కాల్స్ ను స్పందించవద్దని, వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు.

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యవద్దని, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారన్నారు.

వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని అన్నారు.

తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారన్నారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించాలని అన్నారు.

మినీ గురుకులాల్లో (2023-24) ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

మెదక్: జిల్లాలోని మెదక్, కౌడిపల్లిలోని మినీ గురుకులాల్లో గల వివిధ తరగతుల్లోని ఖాళీ భర్తీకి(2023-24) అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ ఒక ప్రకనలో తెలిపారు. మెదక్ లోని మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లతోపాటు 2 వ తరగతిలో 2 సీట్లకు, 3 వ తరగతిలో 1 సీటుతోపాటు కౌడిపల్లిలో ఒకటవ తరగతిలో 30, రెండవ తరగతిలో 17, మూడవ తరగతిలో 10, నాల్గవ తరగతిలో 3 బ్యాక్ లాగ్ ఖాళీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తమాని వెల్లడించారు. ఆయా పాఠశాలల్లో చేరేందుకు మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన ఖుఉఉ గిరిజన బాలికలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 5 సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు వచ్చే నెల 4వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 10 వ తేదీన జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ వద్దతిన విద్యార్థినులను ఎంపిక చేస్తామన్నారు. తల్లిదండ్రులు ఆదాయపు ధృవీకరణ పత్రంతోపాటు బర్త్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి గజిటెడ్ అధికారి ధృవీకరణతో మెదక్, కౌడిపల్లి మినీ గురుకులంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాల కోసం 9948900450 (మెదక్), 8790641672 (కౌడిపల్లి) నెంబర్లకు సంప్రదించాలన్నారు.

వేములవాడ ప్రెస్ క్లబ్ ఎన్నికకు నామినేషన్లు దాఖలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయు) ఎన్నికల్లో పలు స్థానాలకు నామినేషన్లు దాఖలైయ్యాయి.

అధ్యక్షులుగా పుట్టపాక లక్ష్మన్, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి ప్రశాంత్, దులం రఘు, జనరల్ సెక్రెటరీ గా, ఖలీమ్ పాషా, కొక్కుల శ్రీనివాస్, నూగురి మహేష్, జాయింట్ సెక్రటరీగాడి. సంపత్, జి రవికుమార్,కోశాధికారిగా జి. ప్రవీణ్ కుమార్, ఎం నరేష్, కార్యవర్గ సభ్యులుగాశ్రీరాముల శ్రీధర్, హబీబ్ పాషా, ఉల్లేందుల మల్లేశం, మ్యాన శ్రీనివాస్, ఆర్. సాయిబాబా, జి కిషన్, ఏ నగేష్, నామాల శ్రీనివాస్, తాటికొండ పవన్ కుమార్ లు నామినేషన్ లు వేశారు.కేవలం అధ్యక్ష స్థానానికి తప్ప మిగతా అన్ని స్థానాలను పోటీ నెలకొంది.

భారత ప్రధాని మోడీ గోబ్యాక్ గోబ్యాక్

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు

ఖమ్మం,ఏప్రిల్ 8: (నేటి నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ఏవి నెరవేర్చని ప్రధాని మోడీ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామన్నారు ఇంతవరకు జరగలేదు.కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తామన్నారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదు. ఇంతవరకు ఏదీ జాతీయ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేదు.విశాఖ ఉక్కు తెలుగు ప్రజల హక్కు. దీనిని ప్రైవేటీకన్న చేసే ప్రయత్నాలు,ఆలోచన విరమించుకోవాలి.దేశ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ప్రభుత్వరంగసంస్థల ప్రవేటికరణను మానుకోవాలి ప్రజలందరికీ ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పాడు కేంద్ర ప్రభుత్వం5లక్షల సహకారం అందిస్తామన్నాడు ఇంతవరకు ఏదీ జరగలేదు ఈ తప్పుడు వాగ్దానాలు చేస్తున్న మోడీ గోబ్యాక్ గోబ్యాక్..శనివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణ్ వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ,ఆర్ ప్రకాష్,దొంగల తిరుపతిరావు,త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, టూ టౌన్ కార్యదర్శి సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్ 35 డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకటరావు, మహిళా నాయకురాలు మెరుగు రమణ, అమరావతి, భాగం అజిత, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీఎస్ఓ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు ప్రతిభ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): ఇండియన్ నేషనల్ ట్యాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ప్రకటించిన జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో వేములవాడ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులు ప్రతిభను చాటారు. అల్ ఇండియా 2వ ర్యాంక్ పి సాత్విక (6వ తరగతి) 3వ ర్యాంక్ పి ప్రణవ్ సాయి (7 వ తరగతి), 4వ ర్యాంక్ కే రిత్యుష (4వ తరగతి) 5వ ర్యాంక్ ఏ రిషి ఫణేంద్ర (9 వ తరగతి), 5వ ర్యాంక్ బి విహన్ గౌడ్ (3వ తరగతి), 69 మంది గోల్డ్ మెడల్, ఐదు స్పెషల్ ప్రైజ్, 26 కన్సోలేషన్ ప్రైజ్ లు, 81 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ లు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులు, యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యానంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం లక్ష్మణ్ రావు, రీజినల్ ఇంచార్జి ముద్రకోలా రాజు, అకాడమిక్ కో- ఆర్డినేటర్ పల్లె ప్రవీణ్, అకాడమిక్ డీన్ వర్లపెల్లి శేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జి టి. సృజన, పీపీటీ ఇంచార్జి యం. మమత ఐఎన్ఎస్ఇంచార్జిలు కే అరుణ్ కుమార్, ఎం శ్రీలత, ఏఓ ఆకునూరి సుధీర్, పీఈటి లింగాల సుధాకర్ పాల్గొన్నారు.

వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్యక్షుడిగా పుట్టపాక లక్ష్మణ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి):, వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్యక్షుడిగా పుట్టపాక లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తనఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తనను నమ్మి ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు ప్రెస్ క్లబ్ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానన్నిఅన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన లక్ష్మణ్ కు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సినీనటుడు.అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర థియేటర్లో సినీనటుడు అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. ముందుగా అల్లు అర్జున్ టౌన్ ప్రెసిడెంట్ శీలం విజయ్ యాదవ్ కేకు కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కళాకారులు మెగా ఫ్యామిలీ ఇన్చార్జ్ మారం ప్రవీణ్ కుమార్ పాల్గొని ఇంత ఘనంగా అల్లు అర్జున్ వేడుకలు జరిపిన శీలం విజయ్ యాదవ్ ని అభినందించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ టౌన్ ప్రెసిడెంట్ శీలం విజయ్ యాదవ్ మాట్లాడుతూ ఐకల్ స్టార్ అల్లుఅర్జున్ బర్త్ డే వేడుకలు జరపడం చాలా సంతోషంగా ఉందంటూ, రానున్న రోజుల్లో అల్లు అర్జున్ అభిమానులందరినీ ఏకతాటికి తీసుకొచ్చి సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. యావత్ ప్రపంచమే ఎదురుచూస్తున్నటువంటి పుష్ప2 సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ ఇన్చార్జ్ మారం ప్రవీణ్ కుమార్, రాష్ట్ర చిరంజీవి అభిమాన సంఘం నాయకులు దుశేటి అరుణ్ తేజ చారి , సుకుమార్, అల్లు అర్జున్ అభిమానులు వేముల సందీప్, కర్రు తిరుపతి, తేజ, వంశీ, నితిన్, అభిమాన నాయకులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహాలను ట్యాంక్ బండ్పై ఏర్పాటు చేయాలి

– బీసీ సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మహిళలకు సమానత్వం మూఢ నమ్మకాలపై వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అని... అటువంటి గొప్ప వ్యక్తుల చరిత్ర భావితరాలకు అందించడానికి పూలే దంపతుల విగ్రహాలను ట్యాంక్ బండ్పై ఏర్పా టు చేయాలని బీసీ సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ.. దేశంలోనే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతులు విగ్రహాలను నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. రెండు ఎకరాలలో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ట్యాంక్బండ్పై మహాత్మా జ్యోతిబాపూలే దంపతుల 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కేసీఆర్ చొరవ తీసుకోవాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువుగా భావించే జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నించారు. దేశంలో విద్యా విప్లవం తీసుకువచ్చిన గొప్ప సంఘ సేవకులు పూలే దంపతులను కొనియాడారు. ఏప్రిల్ 11న పూలే జయంతి వేడుకల్లో విగ్రహ ఏర్పాటు పై ప్రకటన చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తం గా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటు పల్లి నరేశ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు బిళ్ళ పండరినాథ్, మంగళపల్లి రమేశ్, జయరాజ్ , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ ఎక్కడ? కుర్చీ వేసాము.. శాలువ తెచ్చాము !

–బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఎద్దేవా

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాత పగలు చల్లారలేదు. తనను జైల్లో పెట్టినందుకు కేసీఆర్ ను వదిలేది లేదంటూ బండి సంజయ్ కాస్త గట్టిగానే పంతం పట్టినట్టుగా తెలుస్తోంది. అందుకే మోడీ హైదరాబాద్ వచ్చిన వేళ కాక రేపు మాటలు మాట్లాడాడు. కేసీఆర్ ను సన్మానించడానికి కుర్చీ వేశాం 'శాలువ' తెచ్చానంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ మాటలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. తనను అరెస్ట్ చేయించిన కోపం బండి సంజయ్ కు ఇంకా తగ్గలేదు. అందుకే ప్రధాని ముందే కేసీఆర్ కు గట్టి పంచ్ లు ఇస్తూ ప్రసంగించాడు. కేసీఆర్ పై సెటైర్లు వేశాడు. తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం వచ్చిన ప్రధాని మోడీ వాటిని ప్రారంభించేసి శంకుస్థాపనలన్నీ చేసేసిన తర్వాత హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభ ముగిసిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ్లి కేసీఆర్ షెడ్యూల్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు.సీఎం కేసీఆర్ కోసం ఎదురుచూశానని అన్న బండి సంజయ్.. కేసీఆర్ కు సన్నానం చేసేందుకు శాలువా కూడా తీసుకొచ్చనంటూ ఈ సందర్భంగా అదిరిపోయేలా సెటైర్ వేశారు. ప్రొటోకాల్ ప్రకారం కేసీఆర్ కోసం కుర్చీ కూడా వేశామన్నారు. దేశ ప్రధాని రాష్ట్ర అభివృద్ధి కోసం హైదరాబాద్ కు వస్తే కేసీఆర్ ఎందుకు రారు అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ ఆటంకం అని విమర్శించారు.తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం కావడానికి రైల్వే మంత్రి బీజేపీ నేతలంతా వస్తే కేసీఆర్ మాత్రం రాలేదంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు. సొంత రాష్ట్రంపై ఆయనకు ప్రేమ లేదా? అంటూ ప్రశ్నించింది..ఇప్పుడు కేసీఆర్ రాకపోవడానికి ఆయనకు జ్వరం వచ్చిందా? లేక కోవిడ్ వచ్చిందని అంటారు కావచ్చని బండి సంజయ్ సెటైర్లు వేశారు. కార్యక్రమానికి హాజరు కాకపోవడానికి కారణం తెలంగాణ సమాజానికి చెప్పాలంటూ బండి సంజయ్ డిమాండ్ చేశారు.

వర్షంతో తడిసిన రోడ్డుపై జారిన బైకర్.. లారీ ఢీ నుంచి ఎలా బయటపడ్డాడంటే!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: రోడ్డుపై జరిగే ప్రమాదాల నుంచి కొందరు అనూహ్యంగా ప్రాణాలతో బయటపడుతుంటారు. ఒక వ్యక్తి కూడా అలాగే ప్రాణాలు దక్కించుకున్నాడు. అతడు కొంత ఆలస్యం చేసి ఉంటే జరిగే దారుణం ఊహించుకోవడం కష్టం. జోరుగా వర్షం కురుస్తున్న సమయంలో ఒక రోడ్డుపై వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. ఒక వ్యక్తి కూడా బైక్పై వేగంగా వెళ్లాడు. అయితే వర్షానికి ఆ రోడ్డు తడిసింది. దీంతో ఆ వ్యక్తి బైక్పై నియంత్రణ కోల్పోయాడు. ఆ బైక్ రోడ్డుపై జారింది. ఆ బైక్ వెనుకే ఒక లారీ కూడా వేగంగా వస్తున్నది.

కాగా, బైక్ జారడంతో దానిని నడుపుతున్న వ్యక్తి రోడ్డుపై పడ్డాడు. వెనుక వాహనాలు వస్తుండటాన్ని గమనించిన వెంటనే అతడు వేగంగా పక్కకు పరుగెత్తాడు. ఇంతలో ఒక లారీ వేగంగా అతడి బైక్ మీదకు దూసుకెళ్లింది. లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో అది ఆగింది. అయితే ఆ బైకర్ బైక్ జారిన చోట నుంచి కదలకుండా అక్కడే ఉండి ఉంటే ఆ లారీ కింద నలిగిపోయి ఉండేవాడు.

మరోవైపు ఆ రోడ్డుపై వెళ్తున్న మరో వాహనంలోని ఫ్రంట్ కెమెరాలో ఈ వీడియో రికార్డ్ అయ్యింది. 'హౌ డిడ్ యూ గెట్ అవుట్ అలైవ్' అనే యూజర్ ట్విట్టర్లో ఈ వీడియోను షేర్ చేశారు. దీంతో ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నెటిజన్లు కూడా భిన్నంగా స్పందించారు. ఈ వీడియో క్లిప్ చూసి షాక్ అయినట్లు కొందరు తెలిపారు. ఆ బైకర్ అదృష్టవంతుడని, ప్రమాదం నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడని కొందరు పేర్కొన్నారు. మరికొందరు ఫన్నీగా కామెంట్లు చేశారు.

అయితే వాహనదారులను రోడ్డు ప్రమాదాల పట్ల ఈ వీడియో అప్రమత్తం చేస్తుందని కొందరు పేర్కొన్నారు. వర్షాకాలంలో రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మరికొందరు సూచించారు.

ఎమ్మెల్యే రమేష్ బాబును కలిసిన సీపీఐ జాతీయ సభ్యులు చాడా వెంకట రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8: (నేటినిజం ప్రతినిధి): శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటీ సభ్యులు చాడా వెంకటరెడ్డి శనివారంసంగీత నిలయంలో మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, దనికవర్గానికి దోచి పెడుతున్న ప్రభుత్వ కంపెనీల అమ్మకం, ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ, ధరల పెరుగుదలపై వామ పక్షాల పోరాటం మొదలగు వాటిపై సంభాషించారు. భవిష్యత్తులో కలిసి కట్టుగా పని చేద్దామని తెలిపారు. స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వర రావుతో కలిసి పని చేసిన అనుభవాలను వారు గుర్తు చేసుకున్నారు.

ఒలంపియాడ్లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం,ఏప్రిల్ 8:(నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్(సోఫ్)ఒలంపియాడ్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.ఇంటర్నేషనల్ ఎస్ఓఎఫ్ సంస్థ గోల్డ్ మెడల్స్ ను పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆద్య,జయదీప్ వర్మ,శతాన్సు,సహస్ర, అభయ్ కృష్ణ,నిరూప,సుదేక్ష,జస్విన్,సన్వినిహాల్ తేజ్,హువేరా అప్స,అభిరాం రెడ్డి,యశ్విని, నితిక,యోగాన్స్,పునర్వి హస్విశారావు,కార్తికేయ రెడ్డి,మోహిత్ దన్వి,కుందనికా,సాయి మిదినిష్ లు సాధించారు. 25 మందికి ఇంటర్నేషనల్ మెడల్స్, నలుగురికి జోనల్ లెవెల్ టాపర్ మెడల్స్,78 మందికి జోనల్ లెవెల్ డిస్టింక్షన్ మెడల్స్,50 మందికి స్కూల్ లెవెల్ ఎక్సలెన్సీ గోల్డ్ మెడల్స్,లను పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకున్నారు.వివిధ ఒలంపియాడ్ టెస్ట్ లలో మెడల్స్ అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య,పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

యాదగిరిగుట్ట లక్ష్మి నారసింహస్వామికి పెరిగిన ఆదాయం

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 8: యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మి నారసిం హస్వామిని దర్శించుకునేందుకు శనివారం ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల తాకిడికి అనుగుణం గా అధికారులు పలు ఏర్పాట్లు చేశారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.51,62,780 ఆదాయం వచ్చిం దని వెల్లడించారు.

ప్రధాన బుకింగ్ ద్వారా రూ. 7,62,800, కైంకర్యములు ద్వారా రూ. 4,200, సుప్రభాతం ద్వారాద్వారా రూ. 9,500,పుష్కరిణీ ద్వారా రూ.1600,ప్రతాల ద్వారా రూ. 2,46,400 ఆదాయం సమకూరిందని వెల్లడించారు. ప్రచార శాఖ ద్వారా రూ. 16,400, వీఐపీ దర్శనం ద్వారా రూ. 4,50,000,యాదరుషి నిలయం ద్వారా రూ. 1,15,168,ప్రసాదవిక్రయం ద్వారా రూ. 18,79,630 ఆదాయం వచ్చిందన్నారు.

పాతగుట్ట ద్వారా రూ.69,900, కళ్యాణ కట్ట ద్వారా రూ. 1,15,000,శాశ్వత పూజలు ద్వారా రూ. 5,000,వాహన పూజల ద్వారా రూ. 27,700,కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ. 6,50,000 ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.1,72,716, శివాలయం ద్వారా రూ. 13,300,అన్నదానం ద్వారా రూ.71,511,బ్రేక్ దర్శనం(శీఘ్రదర్శనం టజీతీబజీని) ద్వారా రూ. 5,03,400,క్లాక్ రూమ్ మొబైల్స్ ద్వారా రూ.33,475, మొక్కు వస్త్రాల ద్వారా రూ.15,080 ఆలయానికి వచ్చిందన్నారు.

మహిళా సమ్మాన్ సేవింగ్స్.. పన్ను మినహాయింపుల్లేవ్.. తెగేసి చెప్పిన కేంద్ర ఆర్థికశాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్.. మహిళా ఇన్వెస్టర్లను ప్రోత్సహించేందుకు 'మహిళా సమ్మాన్ సేవింగ్స్' తీసుకొస్తున్నామని గత ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్ గొప్పగా తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఫిక్స్డ్ రిటర్న్స్తోపాటు పెట్టుబడులకు సేఫ్టీ పథకాల్లో ఒకటి ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్. ఇన్వెస్టర్లు ఫిక్స్డ్ రిటర్న్స్తోపాటు సురక్షిత ఇన్వెస్ట్మెంట్ స్కీమ్లకు ప్రాధాన్యం ఇస్తారు. దీంతోపాటు ఇప్పటి వరకు అమల్లో ఉన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఇన్వెస్ట్మెంట్స్, దానిపై వచ్చే ఆదాయానికి ఇన్కం టాక్స్ వర్తిస్తుంది. మహిళా సమ్మాన్సేవింగ్స్ స్కీమ్కు ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద మినహాయింపు లభిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తం వచ్చాయి. పలువురు నెటిజన్లు కూడా కేంద్ర ఆర్థికశాఖను ఈ-మెయిల్స్ ద్వారా ఈ విషయమై పలు సందేహాలు తీర్చమని కోరారు. దీనిపై కేంద్రం స్పష్టమైన క్లారిటీ కూడా ఇచ్చింది.

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ కింద పెట్టుబడులపై వచ్చే ఆదాయంపై ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపు వర్తించదని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ నెల ఐదో తేదీన కేంద్ర ఆర్థికశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అంటే ఈ పథకంలో పెట్టుబడులపై వచ్చే ఆదాయానికి ఆదాయం పన్ను వర్తిస్తుందన్నమాట.

ఒక్కో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఖాతాలో రూ.2 లక్షల వరకు గరిష్టంగా పెట్టుబడి పెట్టొచ్చు. వార్షిక ప్రాతిపదికన 7.5 శాతం వడ్డీ వర్తిస్తుంది. కేవలం ఈ పథకంలో మాత్రమే పెట్టుబడులు పెట్టినట్లయితే.. దానిపై వచ్చే ఆదాయం మీద టీడీఎస్ డిడక్ట్ చేసే అవకాశం ఉండదు. అదీ కూడా ఇతర ఫిక్స్డ్ డిపాజిట్లపై మీ ఆదాయంతోపాటు మీ పన్ను శ్లాబ్ను బట్టి మహిళా సమ్మాన్ పథకంలో పెట్టుబడిపై ఆదాయం మీద టీడీఎస్ డిడక్ట్ చేయాలా.. వద్దా అని ఐటీ శాఖ అధికారులు నిర్ణయిస్తారు. కనుక ఇతర పన్ను ఆదా పథకాల మాదిరిగా దీనిపై టాక్స్ బెనిఫిట్లు మీరు క్లయిమ్ చేయలేరు.

షాపు ఏదైనా.. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటలు తెరిచి ఉంచుకోవచ్చు

హైదరాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);షాపు ఏదైనా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటలు తెరిచి ఉంచుకునేందుకు వీలుగా చట్టాన్ని మారుస్తూ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. అయితే..ఇందుకోసం రూ.10వేల మొత్తాన్ని అదనంగా కట్టేస్తే సరిపోతుంది.అయితే.. దీనికి సంబంధించిన కొన్ని నిబంధనల(అన్నీ నుముచితమైనవే)ను పాటి స్తే సరిపోతుందని పేర్కొన్నారు.

తాజాగా కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల నేపథ్యంలో విడుదలైన జీవోను చూస్తే.. ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి.24 గంటలు పని చేసే వ్యాపారానికి సంబంధించి పని చేసే సిబ్బందికి ఐడీ కార్డులు తప్పనిసరిగా జారీ చేయాలి. వారాంతపు సెలవు ఇవ్వాల్సిందే. వారంలో కచ్చితమైన పని గంటలు ఉండేలా చూడటం.. ఓవర్ టైంకు అదనపు జీతం ఇవ్వటం.. పండుగలు..

సెలవు దినాల్లో పని చేసిన వారికి అదనపు చెల్లింపులు జరపటం చేయాలి. లేదంటే కాంపెన్సేటరీ సెలవు ఇవ్వాలి.

మహిళా ఉద్యోగులకు తగిన వేతనం తప్పనిసరి.రాత్రి షిఫ్టులో పని చేసే మహిళా ఉద్యోగుల నుంచి వారి ఇష్ట పూర్వకంగానే అంగీకారం తీసుకోవాలి. రవాణా సదుపాయం కల్పించాలి.

రికార్డుల్ని సరిగా నిర్వహించటంతో పాటు.. పోలీస్ యాక్టులోని నిబంధనల్ని తప్పనిసరిగా పాటిస్తే సరిపోతుంది.

తెలంగాణ వ్యాప్తంగా ఈ కొత్త నిబంధనలు తెచ్చినా.. హైదరాబాద్ మహానగరాన్ని మరో దిశగా తీసుకెళ్లేందుకు ఈ కొత్త ఆదేశాలు సాయం చేస్తాయని మాత్రం చెప్పక తప్పదు.

భద్రాద్రికి పోటెత్తిన భక్తులు.. జనసంద్రంగా మారిన గోదావరి పరిసరాలు

భద్రాచలం, ఏప్రిల్ 8: భద్రాద్రికి భక్తులు పోటెత్తారు. గోదావరి పరిసరాలు జనసంద్రంగా మారాయి. రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శుక్రవారం రాత్రి నుంచే భక్తులు భద్రాచలానికి చేరుకున్నారు. తెల్లవారుజామున పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి రామయ్యను దర్శించుకునేందుకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. గంటల కొద్ది వేచి చూసి స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తుల రాకతో ఆలయ పరిసరాలు, గోదావరి కరకట్ట కిటకిటలాడుతూ కనిపించాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రసాదాల విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేశారు. స్వామి వారికి నిత్య కృత్యం జరిగే నిత్య కల్యాణానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా 276 దంపతుల జంటలు పాల్గొన్నాయి. భక్తుల రద్దీని ముం దుగానే ఊహించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి, ఆలయ అధికారులు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. ఆలయ సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్ అంతరాలయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.

బీ అలర్ట్.. హైదరాబాద్లో మండుతున్న ఎండలు..

హైదరాబాద్, ఏప్రిల్ 8: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం వ్యాప్తంగా ఎండలు మండిపోతు న్నాయి. అప్పుడప్పుడు అక్కడక్కడ చిరుజల్లులుకురుస్తున్నాయి. ఇవాళ ఉదయం నుంచి హైదరాబాద్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఎండలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని హైదరా బాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. దీంతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని వాతావరణ శాఖ సూచించింది. రాత్రి పూట 23 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉంది.

రాబోయే మూడు రోజుల్లో నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, నిజామాబాద్, మంచిర్యాల జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. ఇక అన్ని జిల్లాల్లో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

డిబార్ అయిన టెన్త్ విద్యార్థికి ఊరట.. పరీక్షలకు అనుమతినిస్తూ హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 8:పదవ తరగతి హిందీ పరీక్ష పేపర్ లీకేజీకి కారణమయ్యాడన్న ఆరోపణలతో డిబార్ అయిన విద్యార్థి హరీష్కు ఊరట లభించింది. సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు రాసే ందుకు హైకోర్టు అనుమతినిచ్చింది. హన్మకొండ జిల్లా కమలాపూర్లో హిందీ పేపర్ లీకేజీ ఆరోపణలతో అధికారులు హరీష్ను డిబార్ చేసిన విషయం తెలిసిందే. ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తరపున విద్యార్థి తండ్రి హైకోర్టును ఆశ్రయించా రు. కోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.తన కొడుకు హరీష్ హిందీ పరీక్ష రాస్తున్న సమయంలో ఎవరో బలవం తంగా పేపర్ లాక్కు న్నారని తెలిపారు. కమలాపూర్లో నమోదైన ఎఫ్ ఐఆర్లో కూడా హరీష్ పేరు ఎక్కడా లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయినా అధికారులు శుక్రవారం నాటి పరీక్షను రాసేందుకు అనుమం తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన కొడుకును రాజకీయాలకు బలిచేశారని ఆరోపిస్తూ.. హరీష్ను -టె-న్త్ పరీక్షలు రాసేలా అనుమతి ఇవ్వాలని కోర్టును కోరారు. దీనిపై శనివారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. విద్యార్థిని మిగతా పరీక్షలు రాసేలా అనుమతివ్వాలని అధికారులను ఆదేశించింది.

సమైక్య సాహితి కరీంనగర్.
తెలంగాణ సాహితీ సంస్థ
సంయుక్త ఆధ్వర్యంలో...
ఆహ్వానము
ప్రజాకవి శ్రీ వేణుశ్రీ గారి
ఓ ప్రచేతసా !
పుస్తకావిష్కరణ మరియు అంకితోత్సవం
తేది : 09.04.2023 ఆదివారం సా॥ 5.30 గంటలకు
వేదిక : భగవతి పాఠశాల, భగత్‌నగర్, కరీంనగర్.
సభాధ్యక్షులు :
మాడిశెట్టి గోపాల్, అధ్యక్షులు, సమైక్య సాహితి
ముఖ్య అతిథి :
సాహితీరత్న శ్రీ గంధ్ర లక్ష్మణరావు, అవధాని, సాహితీ గౌతమి అధ్యక్షులు
విశిష్ట అతిథి :
శ్రీ వారాల ఆనంద్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
ఆవిష్కర్త :
డా॥ తంగిరాల చక్రవర్తి, ప్రముఖ కవి, రచయిత
కృతి స్వీకర్త :
డా॥ సంజీవ రావు, పూర్వ ప్రధాన ఆచార్యులు, బిషప్ సాలమన్ జూనియర్ కళాశాల
గౌరవ అతిథులు :
శ్రీ బి.రమణా రావు, భగవతి పాఠశాలల చైర్మన్
శ్రీ మాడుగుల రాములు, తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి
ఆత్మీయ అతిథులు :
శ్రీ సి హెచ్. రమణాచార్యులు, అధ్యక్షులు, తెలంగాణ సాహితి కరీంనగర్.
డా॥ బి.వి.ఎస్.స్వామి, సహాధ్యక్షులు, సమైక్య సాహితి
పుస్తక పరిచయం :
శ్రీ కూకట్ల తిరుపతి, ప్రముఖ కవి, రచయిత
అందరికీ స్వాగతం
కె.ఎస్. అనంతాచార్య, ప్రధాన కార్యదర్శి, సమైక్య సాహితి
బి.ఎన్.ఆర్.శర్మ, ఉపాధ్యక్షులు, సమైక్య సాహితి

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.